

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



వరుణ..కరుణ!

- జిల్లాలో రోజంతా చిరుజల్లులు
- మరో 48 గంటల పాటు హెచ్చరిక



వర్షాల నేపథ్యంలో రెయిన్‌కోట్లతో కనిపించిన వాహనదారులు

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 18 (ఆం ధ్రజ్యోతి) : జిల్లావ్యాప్తంగా వాతావరణం సోమవారం నిలకడగానే కనిపించింది. అధికారులు భయపడిన స్థాయిలో వానలు లేవు.దీంతో అధికార యంత్రాంగం ఊపిరిపీ ల్చుకున్నా రు.ఆదివారం రాత్రి జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికల నేపథ్యంలో అధి కారులు భయపడ్డారు. ముందస్తు జాగ్రత్తచర్యల్లో భాగంగా పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించారు. కాని సోమవారం పరి స్థితి కాస్త నిలకడగానే ఉన్నప్పటికి మంగళ, బుధ వారాల్లో వర్షాలు భారీగా కురిసే అవ కాశాలు ఉండ డంతో తగు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. జిల్లావ్యాప్తంగా 19 మండలాల్లో సోమవారం వర్షం కురి సింది.అత్యధికంగా కోరుకొండ మండలంలో 47.0 మి.మీ వర్షపాతం నమోదైంది.అత్యల్పంగా కొవ్వూరు మండ లంలో 7.8 మి.మీ వర్షం కురిసింది. గోకవరంలో 33.0 మి.మీ, రాజానగరంలో 28.2 మి.మీ, రంగంపేటలో 28.0 మి.మీ, అనపర్తిలో 27.4 మి.మీ, ఉండ్రాజవరంలో 23.2 మి.మీ, బిక్కవోలులో 22.8 మి.మీ, రాజమహేంద్రవరం రూరల్‌లో 21.8 మి.మీ, కడియంలో 20.4 మి.మీ, పెర వలిలో 19.6 మి.మీ, రాజమహేంద్రవరంలో 18.8 మి.మీ, తాళ్ళపూడిలో 18.4 మి.మీ, చాగల్లులో 17.8 మి.మీ, నిడ దవోలులో 17.4 మి.మీ, సీతానగరంలో 17.0 మి.మీ, దేవ రపల్లిలో 16.4 మి.మీ , నల్లజర్లలో 15.6 మి.మీ, గోపాల పురంలో 15.2 మి.మీ వర్షపాతం నమోదైంది. జిల్లావ్యా ప్తంగా సగటున 21.9 శాతం వర్షం కురిసింది. గోదావరి వరదలు పెరగడంతో లంక గ్రామాల్లో ఉన్న మత్స్యకారు లను రాజమహేంద్రవరంలో ఏర్పా టు చేసిన పునరా వాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. గత మూడు రోజులుగా అడపాదడపా వర్షాలతో జనం బెంబేలెత్తుతున్నారు. గోదావరి వరద పెరిగి వర్షాల వల్ల నగరంలో మురుగునీరు పెరిగితే అవుట్‌ఫ్లో పరిస్థితిపై కూడా చర్చించారు. నగరంలో ముంపు నివారణకు చర్యలు చేపట్టాని ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఎక్కడా ఎటు వంటి ప్రమాదకర సంఘటనలు జరుగకుండా జిల్లా కలెక్టర్ ప్రశాం తి అప్రమత్తం చేశారు. మరొ క 48 గంటల వరకు జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షా లు కురుస్తా యని రాష్ట్ర విపత్తుల నిర్వ హణ సంస్థ ప్రకటించిన నేప థ్యంలో జిల్లావ్యాప్తంగా 19 మండలాల్లో క్షేత్రస్థాయి లో పరిస్థితిపై కలెక్టర్ ఆరా తీశా రు.వర్షాలకు ఇబ్బందికర పరిస్థితులు తలేత్తే అవకాశం ఉన్న ప్రాం తా ల్లో అధికారులు పర్య టించి తగు జాగ్ర త్త చర్య లు చేప ట్టాలని ఆదే శాలు జారీ చేశారు.

భద్రాచలం వరకూ ఫ్రీ!

భద్రాచలం అంతర్రాష్ట్ర సర్వీసు ఎన్‌క్లేవ్ సర్వీసులుగా నడిపేందుకు ఆర్టీసీ సన్నద్ధం



రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 18 (ఆం ధ్రజ్యోతి) : స్త్రీ శక్తి పథకాన్ని జిల్లాలో మరింత వి స్తృతం చేయనున్నారు. కొన్ని అంతర్రాష్ట సర్వీసు లను ఎన్‌క్లేవ్ సర్వీసులుగా పరిగణించనున్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం వరకూ ఫ్రీ సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ప్ర స్తుతం రాజమహేంద్రవరం డిపో నుంచి 9 బస్సు లు, గోకవరం డిపో నుంచి 3 బస్సులు భద్రాచ లం వరకూ నడుపుతున్నారు. వీటిని అంతర్రాష్ట్ర సర్వీసులుగా పరిగణిస్తూ స్త్రీ శక్తి ఉచిత ప్రయా ణాన్ని అనుమతించడంలేదు. దీంతో టిక్కెట్ తీసు కుని ప్రయాణించాల్సి వస్తోంది. భద్రాచలం వర కూ నడుస్తున్న ఈ బస్సులను కేవలం మూడున్న ర కిలోమీటర్ల దూరంలో ఉన్న తూర్పుగోదావరి జిల్లా ఎటపాక వరకూ కొనసాగిస్తే ఎన్‌క్లేవ్ సర్వీ సులుగా పరిగణింపబడతాయి. దీన్ని పరిగణన లోకి తీసుకున్న ప్రభుత్వ అధికారవర్గాలు భద్రాచ లం రూటును ఎన్‌క్లేవ్ సర్వీసులుగా మార్చేందు కు నిర్ణయించినట్టు తెలిసింది. దీంతో జిల్లాకు చెందిన వారితో పాటు రాష్ట్రానికి చెందిన స్త్రీలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు ఎటపాక వరకూ ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు వీలుం టుంది.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో విడు దల చేసిన కొన్ని మార్గదర్శకాలను సడలించినట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించి ప్రభుత్వం నుం చి జిల్లా ఆర్టీసీ అధికారులకు ఉత్తర్వులు అందితే మంగళవారం నుంచే ఈ సర్వీసుల్లోనూ ఉచిత ప్ర యాణం అనుమతించే అవకాశం ఉంది. ఈ నే పథ్యంలో జిల్లా ప్రజా రవాణా అధికారి వైఎస్ఎ న్ మూర్తి, సిబ్బందితో కలసి సోమవారం భద్రాచ లం బస్సు రూటును స్వయంగా పరిశీలించారు.

నేడే పీ4 ప్రారంభం

తొలుత ఆరు జిల్లాల్లో ప్రారంభించనున్న సీఎం

రెండో విడతలో తూర్పు

కలెక్టరేట్(కాకినాడ), ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన పీ4 బం గారు కుటుంబాల దత్తత స్వీకరణ కార్యక్రమం పథకం మంగళవారం విజ యవాడలో సీఎం చంద్రబాబు ప్రారం భిస్తున్నారు. తొలుతగా ఆరు జిల్లాల్లో పథకాన్ని ప్రారంభిస్తున్నారు. దీనిలో ఉమ్మడి కృష్ణా జిల్లా, ఉమ్మడి గుంటూరు జిల్లాలు ఉన్నాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో తర్వాత ప్రారంభించ నున్నారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లో పీ 4 బంగారు కుటుంబాల దత్తత స్వీకరణ లక్ష్యం 2 లక్షల 19 వేలు కాగా దాన్ని కాస్తా 2 లక్షల 11 వేలకు కుదిం చారు. దీనిలో ఇప్పటివరకు 1,64,249 బంగారు కుటుంబాల దత్తతు స్వీకరిం చారు.ఇంకా 46,751 కుటుంబాలను దత్త త స్వీకరించడానికి అధికారులు ప్రయ త్నాలు చేస్తున్నారు. బంగారు కుటుంబా ల అవసరాలు ఏమిటో తెలు సుకోవడా నికి కుటుంబ అవసరాల (నీడ్ అసెస్మెం ట్) సర్వే విజయవంతంగా నిర్వహించా రు. మిగిలిన లక్ష్యాన్ని చేరుకోవడానికి అధికారులు మార్గదర్శులుతో సంప్రదిం పులు చేస్తున్నారు. రెండో విడతలో ఇక్కడ పథకాన్ని ప్రారంభించే అవ కాశం ఉన్నట్టు అధికారిక సమాచారం.



మేం..డ్రాప్!

వ్యాపారుల్లో నిరాశ!

నూతన బార్ పాలసీపై వ్యాపారుల అనాసక్తి

బ్రాందీ షాపులు, బార్లు ఏవైనా సరే సిండి కేట్లుగానే రంగంలోకి దిగుతారు. అదీ మద్యం వ్యాపారంలో ఏళ్ల తరబడి ఉన్న వాళ్లే ఎక్కువగా ఉంటారు. కొత్తవాళ్లు రావడం, నిలదొక్కుకోవడం అరుదు. ఇప్పుడు కొత్త బార్ పాలసీపై ప్రస్తుత బార్ వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేలం విధానంతో ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం సమకూరుతుంది. అందువల్ల వైసీపీ హయాంలో ఆ విధా నాన్ని అమలుచేశారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో లాటరీ విధానాన్ని అమలుచేస్తోంది. జనాభా ప్రాతిపాదికన ఫీజు ఫిక్స్ చేసి లాటరీ వేస్తున్నారు. అయితే ఒక్కో బార్‌కి కనీసం 4 దరఖాస్తులు వస్తేగానీ లాటరీ వేయరు. ఒక్కో దరఖాస్తుకు నాన్ రిఫండబుల్ ఫీజు రూ.5 లక్షలు, ప్రాసెసింగ్ ఫీజు రూ.10 వేలు మొత్తం రూ.5.10 లక్షలు చెల్లించాలి. అంటే నలుగురు కూటమిగా ఏర్పడి ఒక బార్‌కి నాలుగు దరఖాస్తులు సమర్పిస్తే.. ఆ దరఖాస్తు వెల రూ.20.40 లక్షలు అవుతుంది.బార్ ఏడాది లైసెన్సు ఫీజు కలుపుకుంటే.. మొత్తం రూ.కోటి పైనే అవుతుంది. నిర్వహణ ఖర్చులు, వడ్డీలు వంటివి కలుపుకుంటే బార్‌లో రోజు కు అమ్మకాలు కనీసం రూ.75వేలకు పైగా ఉంటేనే గిట్టుబాటవుతుందని లెక్కలు వేస్తున్నారు. ఇప్పుడు మద్యం షాపుల్లో అన్ని బ్రాండ్‌ల మద్యం దొరుకుతోంది. దాంతో బార్‌లలో అదనపు ధరలతో అమ్మితే ఎంతమేర విక్రయాలు సాగుతాయ న్నది మరో ప్రశ్న.పర్మిట్ రూమ్‌లకు పర్మిషన్ ఇస్తున్నందున వాటి ప్రభావం కూడా బార్‌లపై పడే అవకాశం ఉంది.ఒక బార్‌కి 4 దరఖాస్తులు, ఇష్యూ ప్రైస్ పై 15 శాతం అదనంగా అదనపు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ (ఏఆర్ఈటీ) వసూలు అంశాల పైనా వ్యాపారుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఇవన్నీ బేరీజు వేసుకుంటే వ్యాపారం చేయడం కష్టమేనన్నది వ్యాపారుల అభిప్రాయం. ప్రభు త్వం పాలసీలో అనుకూల మార్పులు తీసురావాలని డిమాండు వినిపిస్తోంది.

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)

సుదీర్ఘ కసరత్తు తర్వాత ఎక్సైజ్ శాఖ ప్రతి పాదనలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. గతంలో ఉన్న విధానాల్లో మార్పులను చేస్తూ కొత్త పాలసీని తెచ్చారు. దీంతో సెప్టెంబరు 1 నుంచి కొత్త బార్‌లు అందుబాటులోకి రానున్నా యి. మద్యం విక్రయ వేళలను పొడిగించారు. మూడేళ్ల పాటు ఈ పాలసీ అమలులో ఉం టుంది. బార్లను లాటరీ విధానంలో కేటా యిస్తారు. గతంలో వేలం విధానంలో కేటాయిం చారు. గీత కులాల వారికి తర్వాత నోటిఫికేషన్ జారీ చేస్తారు. ఒక్కో బార్‌కి కనీసం 4 దర ఖాస్తులు వస్తేనే లాటరీ తీస్తారు. ఒక దర ఖాస్తు రుసుం రూ.5 లక్షలు నాన్ రిఫండబుల్, అదనంగా మరో రూ.10 వేలు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలి. అయితే ప్రస్తుత బార్ వ్యాపారులు మాత్రం కొత్త బార్ పాలసీపై బేర్ మంటున్నా రు.ఒక్కో బార్‌కి కనీసం రూ.కోటి వరకూ ఖర్చు అవుతుందని..అంత సొమ్ము వెనక్కు వచ్చే దారి లేదని ప్రస్తుత మద్యం వ్యాపారులు చెబుతు న్నారు. ఎన్నో ఏళ్ల నుంచీ బార్ వ్యాపారంలో ఉన్న వాళ్ల సైతం తాము ఈసారికి డ్రాప్ అం టున్నారు. 2019కి ముందు టీడీపీ హయాంలో ఉన్న పాలసీని తీసుకొస్తే ఓకే అంటున్నారు. దీంతో జిల్లాలో బార్‌ల దరఖాస్తులపై ఆందోళన నడుస్తోంది. జిల్లా ఎక్సైజ్ అధికారులు మాత్రం బార్ పాలసీ ప్రక్రియలో తలమునకలై గీత గీసుకొని విధులు నిర్వహించేస్తున్నారు.

జిల్లాకు 25 బార్‌లు..

మద్యం షాపుల తరహాలోనే బార్‌లకు లైసె న్స్‌లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జీవో కూడా జారీ చేసింది. జగన్ హ యాంలో వేలం విధానంలో రెండేళ్ల పరిమితికి లైసెన్స్‌లు జారీ చేశారు. ఆగస్టు 31తో బార్‌ల రెండేళ్ల లైసెన్సు గడువు ముగుస్తోంది. మొత్తం బార్‌లకు లాటరీ నిర్వహించాలని ఎక్సైజ్ శాఖ ప్రతిపాదించింది. దీనికే కేబినెట్ ఆమోదం తెలి పింది. దీంతో తూర్పు గోదావరిలో జనరల్ కేట గిరీలో 22, గీత కార్మికులకు 3 కలిపి 25 బార్లు రానున్నాయి.రాజ మహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ 18, కొవ్వూరు మునిసిపాలిటీ 1, నిడదవోలు ముని సిపాలిటీ 2, కడియపులంక టూరిజం సెంటర్ 1, గీత కార్మికులకు రాజ మండ్రి కార్పొరేషన్, కొవ్వూరు, నిడదవోలులో ఒక్కోటి చొప్పున కేటా యించారు.జనాభా ఆధారంగా లైసెన్సు ఫీజు ఖరారు చేశారు. 50 వేల వరకూ జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ.35 లక్షలు,ఆపై 5 లక్షల వరకూ రూ.55 లక్షలు, ఆపైన రూ.75 లక్షలుగా ఖరారు చేశారు. గీత కార్మికులకు కేటాయించే బార్‌లకు వాటిలో సగం మాత్రమే వసూలు చేస్తారు. కొత్తగా వచ్చే బార్లలో రూ.99 మద్యం దొరకదు. బార్ లకు దరఖాస్తులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లలో కూడా స్వీకరిస్తారు.ఈ నెల 29 చివరి తేదీగా నిర్ణయిం చారు. విమానాశ్రయాల్లో కూడా బార్ లను ఏర్పాటు చేసుకొనే అవకాశం కల్పించారు. బార్ లకు ప్రస్తుతం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకూ అనుమతి ఉంది. అయితే కొత్త పాలసీలో ఉదయం 10 గంటల నుంచి అర్ధరాత్రి 12 వరకూ తెరిచి ఉంచొచ్చు.

జోష్ ఉంటుందా?

2022లో బార్ లైసెన్సు ఫీజు ఏకంగా రూ.కోటికిపైగా ఉన్నా పర్మిట్ రూంలు లేక పోవడంతో బార్‌ల దందా నడిచింది. ప్రైవేటు మద్యం షాపులకు నిర్వహించిన ప్రక్రి య లో ఆఫ్‌లైన్‌లో 2970, ఆన్‌లైన్‌లో 1414.. మొత్తం 125 షాపులకు 4384 దరఖాస్తులు అం దాయి.

- బార్ వ్యాపారులు బేర్
- దరఖాస్తులకు వెనుకంజ
- పర్మిట్ రూమ్‌లతో ఆందోళన
- తూర్పున 25 బార్‌లు
- లాటరీ విధానంలో కేటాయింపు
- 29 వరకు దరఖాస్తు గడువు
- సెప్టెంబరు 1 నుంచి కొత్త బార్లు

గోపాలపురంలో ఓ షాపునకు ఏకంగా 68 దరఖాస్తులు వచ్చాయి.ఇప్పుడు బార్ దర ఖాస్తుల విషయానికొస్తే ఆ జోరు కనబడక పోవచ్చు. ప్రస్తుత వ్యాపారస్తులు ఈ పాలసీని తిరస్కరిస్తుండగా బ్లాక్ మనీని వైట్‌గా మార్చు కొనే అక్రమార్కులకు వరంగా కనిపిస్తోంది.బ్లాక్ మనీ పోగుబడిన వాళ్లు రం గంలోకి దిగి బార్ల దరఖాస్తులు సమర్పించి.. వ్యాపారాల్లోకి వస్తే పెద్ద మొత్తంలో అక్రమ సొమ్ము సక్రమ ఖాతా ల్లో చేరే అవకాశం ఉంది. దీనిపై కూడా ఇన్‌కంట్యాక్స్ దృష్టి సారించాల్సి ఉంది.



3211 దివ్యాంగ పింఛన్లు రద్దు

- జిల్లాలో దివ్యాంగులు 32 వేలు
- 18 వేల మందికి రీవెరిఫికేషన్

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

దివ్యాంగులు పథకాలు కట్ అవుతు న్నాయి. సదరం సర్టిఫికెట్ల రీ వెరిఫి కేషన్‌తో అర్హులు.. అనర్హుల లెక్క తీస్తు న్నారు.గతంలో అనర్హులు దివ్యాంగ పిం ఛన్లు పొందుతున్నారనే ఆరోపణలు రావడంతో ప్రభుత్వ సదరం రీ అసెస్ మెంట్ చేస్తున్న సంగతి తెలిసిందే. జిల్లాలో సుమారు 32 వేల మంది దివ్యాంగులు ఉన్నారు. అందులో ఇప్పటి వరకూ 18 వేల మందిని సదరం రీ అసెస్‌మెంట్ చేసింది.వీరిలో 3211 మం ది అనర్హులని తేలడంతో పింఛన్లు రద్దు అయ్యాయి.ఇంకా 14 వేల మంది వర కూ రీఅసెస్‌మెంట్ చేయవలసి ఉంది. గత ప్రభుత్వం ఇష్టానుసారం అన ర్హులకు పింఛన్లు ఇవ్వడంతో ఈరోజు ఇబ్బంది ఏర్పడింది. కూటమి ప్రభుత్వ ం అర్హులైన ప్రతీ ఒక్కరికి పింఛన్ ఇచ్చే దిశగా నడుస్తోంది. ప్రస్తుతం అనర్హులైన వారి బస్సు పాస్‌లు రద్దవుతాయి.దీంతో చాలా మంది బస్సు పాస్ లు కోల్పో యారు. గతంలో ఎలా ఇచ్చారో కానీ..మార్చి నెల నుంచి చాలా మంది దివ్యాంగులకు బస్సు పాస్‌లు ఇవ్వడం లేదు. కడియం మండలానికి చెందిన ఓ దివ్యాంగుడికి 75శాతం పైగా అంధత్వ సమస్య ఉంది. అతని గతంలో ప్రభుత్వ పింఛన్‌తో పాటు రాయితీతో కూడిన బస్సు పాస్ ఇచ్చారు. గత మార్చి నెల నుంచి పాస్ ఇవ్వడంలేదు. ఎందుకంటే నిబంధనలు మారాయని.. 100 శాతం అంధత్వం ఉంటేనే బాధితుడికి ఉచిత ప్రయాణంతో పాటు అతని సహాయ కుడికి 50 శాతం రాయితీ ఇస్తూ పాస్ జారీ చేస్తున్నట్టు అధికారులు చెప్పారు.



కామరాజుపేటలో రైతుల పడిగాపులు

యూరియా.. ఏదయా!

- రైతులకు అందని యూరియా
- జిల్లా వ్యాప్తంగా కొరత
- లబోదిబోమంటున్న రైతాంగం

గోకవరం/సీతానగరం, ఆగస్టు 18 (ఆంధ్ర జ్యోతి): జిల్లాలో రైతాంగాన్ని యూరియా కొరత వేధిస్తోంది.. నేటికీ సక్రమంగా సరఫరా కాకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నా రు. కొవ్వూరు, గోకవరం, సీతానగరం,తాళ్లపూడి తదితర మండలాల్లో యూరియా కొరత అధి కంగా ఉంది. మరో వైపు అధికారులు చూస్తే ఎక్కడా కొరతలేదని చెబుతున్నారు. రైతాంగం మాత్రం యూరియా కోసం సొసైటీల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. అయినా లాభం ఉండడం లేదు. అసలే పంట కాలం. రైతులకు ఎరువులు అందక బయట ప్రాంతాలకు పరు గులు పెడుతున్నారు. గోకవరం మండలం కామరాజుపేటలోని శ్రీవేణుగోపాల వ్యవసాయ పరపతి సంఘం (సొసైటీ) వద్ద యూరియా కు రైతులు పడిగాపులు కాస్తున్నారు. రెండు, మూడు రోజులు కాళ్లరిగేలా తిరిగినా ఒక బస్తా కూడా లభించడంలేదని రైతులు వాపో తున్నారు. సీతానగరం మండలం చినకొండే పూడి, సీతానగరం సహకార సంఘాలకు కేవలం ఒక లారీ లోడ్ మాత్రమే రావడంతో రెండు సంఘాలు చెరిసగం పంచుకున్నాయి. సోమవారం ఒక బస్తా చొప్పున యూరియాకు రైతులు సొసైటీ వద్ద క్యూ కట్టారు. గంటల తరబడి లైన్‌లో నిలబడిన కొంత మంది రైతు లకు ఒక బస్తా యూరియా లభించగా, మరి కొంత మందికి ఆ భాగ్యం కూడా కలగక నిరాశతో వెనుదిరిగారు. పదులు సంఖ్యలో అవసరమైన యూరియా బస్తాలు ఒకటో రెండో ఇచ్చి సరి పెట్టుకోమంటే ఎలా గంటూ రైతాంగం ప్రశ్నిస్తున్నారు ఒకవైపు అన్నదాత లకు ఎక్కడా ఎరువుల కొరత ఉండకూడదని ప్రభుత్వం పదేపదే అధికారులకు సూచిస్తున్న ప్పటికీ ఫలితం ఉండడంలేదు.10 ఎకరాలు సాగు చేసే రైతుకు ఒక బస్తా ఇస్తుండడంతో ఏం చేయాలో తోచక ఆందోళన వ్యక్తం చెందు తున్నారు.అధికారులు స్పందించి యూరి యా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

యూరియా దొరకడం లేదు



యూరియా అందక ఇబ్బందులకు గురవుతు న్నాం. ప్రస్తుతం పంటకు యూరియా వేయడం చాలా అవసరం.నేను 4 ఎకరాలు వ్యవసాయం చేస్తుంటే.. ఒక్క బస్తానే ఇస్తున్నారు. ఇలాగైతే వ్యవసాయం కష్టమవుతుంది.

- సీహెచ్.మోహన్,రైతు, సీతానగరం

ఒక బస్తా ఇస్తుంటే ఎలా?



నేను 10 ఎకరాలు వ్యవ సాయం చేస్తున్నా. అవస రానికి సరిపడా యూరియా దొరకడం లేదు. నాకు కనీసం 10 బస్తాలు అవసరం కాని ఒక్క బస్తామాత్రమే ఇస్తున్నారు. ఏమీ చేసు కోవాలో తెలియడం లేదు.

- కాండ్రు నవీన్, రైతు, కొండేపూడి

ఫీవర్..ఫియర్!

జీజీహెచ్‌లో ఓపీ వద్ద క్యూ



- జ్వరాలతో వణుకుతున్న జిల్లా
- పెద్దఎత్తున 'పట్టు-విడుపు' కేసులు
- ప్రైవేట్ ఆసుపత్రులకు బారులు
- ప్రభుత్వాసుపత్రులకు బాధితులు
- మలేరియా కేసులు నమోదు
- టైఫాయిడ్, డెంగీ జ్వరాలు

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాను జ్వరాలు వణికిస్తున్నా యి. రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో జనరల్ మెడిసిన్ విభాగానికి ప్రతి రోజూ సుమారు 100 నుంచి 130 మంది వరకూ వైద్యానికి వ స్తుంటారు. వీరిలో కనీసం 30 శాతం మంది జ్వర పీడితులు ఉంటున్నారు. ఆకస్మికంగా కు రుస్తున్న వర్షాలు, ఎండల తీవ్రత కారణంగా చోటుచేసుకున్న విభిన్న వాతావరణ మార్పుల తో ప్రజలు జ్వరాల బారిన పడుతున్న వారి సంఖ్య అధికంగానే ఉంది.

వైరల్, టైఫాయిడ్ కేసులు

వైరల్, టైఫాయిడ్ వంటి కేసులతో పాటు మలేరియా కేసులు నమోదవుతున్నాయి. వీటి ని వైద్యపరిభాషలో క్లినికల్ మలేరియా (పట్టు విడుపు) జ్వరాలుగా వైద్యులు చెబుతున్నారు. ఒకసారి జ్వరం రావడం, తగ్గడం, మళ్లీ జ్వరం రావడం తగ్గడం వంటి లక్షణాలతో పాటు మూడు రోజుల పాటు మాత్రలు మింగినా జ్వ రం తగ్గకపోవడాన్ని పట్టు విడుపు జ్వరాలుగా వైద్యులు పేర్కొంటున్నారు.ఈ తరహా కేసులు రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు పెద్ద సంఖ్య లోనే వస్తున్నాయి. ప్రస్తుత వర్షాల సీజన్‌లో కామన్‌గా వైరల్ ఫీవర్లు వస్తుంటాయి. కానీ ప్రస్తుతం టైఫాయిడ్, డెంగీ జ్వరాలు, మలేరి యా కేసులు ప్రబలడం ఆందోళన కల్గిస్తోంది. తాగేనీరు, ఆహారం కలుషితం కావడం వల్లే టై ఫాయిడ్ కేసులు పెరగడానికి కారణమని వై ద్యులు చెబుతున్నారు. వర్షాల కారణంగా ఎక్క డికక్కడ నీరు నిలిచిపోవడం, దోమల లార్వా అభివృద్ధి చెందడం జ్వరాల తీవ్రతకు మరో కా రణంగా చెబుతున్నారు.

వాతావరణ మార్పులతోనే జ్వరాలు



వాతావరణ మార్పులు జ్వరాలు ప్రబలడానికి ప్రధాన కారణం. విభిన్న వాతావరణం జ్వరాల తీవ్రత పెంచుతోంది. గోకవరం మండలంలోని పలు గ్రామాలు, కడియం నర్సరీలున్న ప్రాంతాల నుంచి ఇటీవల పట్టు విడుపు జ్వరాలు ఎక్కువ గా వస్తున్నాయి. వీటిని వైద్య పరిభాషలో క్లినిక ల్ మలేరియా జ్వరాలుగా పిలుస్తుంటారు. లక్ష ణాలను బట్టి క్లినికల్ మలేరియానా కాదా అనేది తెలిసిపోతుంది. రాజమహేంద్రవరం జీజీహెచ్ జనరల్ మెడిసిన్ విభాగానికి వచ్చే వారిలో చా లా మంది జ్వరాలతోనే వస్తున్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగడం మంచిది.

- డాక్టర్ సత్యనారాయణ, జీజీహెచ్ జనరల్ మెడిసిన్ హెచ్‌వోడీ

జీజీహెచ్‌కు జ్వరపీడితుల క్యూ

ప్రతిరోజూ రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు జ్వరపీడితులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. అ ర్బన్ హెల్త్ సెంటర్లలోనూ కేసులు నమోదవు తున్నాయి. ఆర్ఎంపీలు, పీఎంపీలకు ఖాళీ ఉం డడంలేదు. డబ్బున్న చాలా మంది ప్రైవేట్ ఆ సుపత్రులకు క్యూ కడుతున్నారు. ప్రధానంగా డెంగీ, టైఫాయిడ్ వంటి జ్వరాల బాధితులు ప్రైవేట్ ఆసుత్రులను ఆశ్రయిస్తున్నారు. రాజమ హేంద్రవరంతో పాటు గోకవరం, కడియం, రా జానగరం, సీతానగరం, కోరుకొండ, కొవ్వూరు, తాళ్లపూడి వంటి ప్రాంతాల నుంచి జ్వరాలతో జీజీహెచ్‌కు వస్తున్నారు.మలేరియా కేసులు ఎ క్కువగా గోకవరం, కడియం మండలంలో నర్స రీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల నుంచి వస్తు న్నాయి. వీటిలోనూ 15-16 ఏళ్ల నుంచి 26-29 ఏళ్ల వయసు వారిలో ఎక్కువగా ఈ క్లినికల్ మలేరియా కేసులు రావడంపై వైద్యవర్గాల్లో ఆందోళన నెలకొంది. కొంతమందికి మందులు రాసి పంపిస్తున్నారు. తీవ్రత ఎక్కువగా ఉంటే ఇన్‌పేషెంట్లుగా చేర్చుకుని వైద్యం అందిస్తున్నా రు. ఐసీయూలోనూ ఒకట్రెండు కేసులున్నాయి.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న తంటికొండ ఆలయ కమిటీ సభ్యులు

పీజీఆర్ఎస్‌లో 100 అర్జీలు స్వీకరణ

రాజమహేంద్రవరం రూరల్/గోకవ రం, 18 (ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యల పరిష్కారంలో అధికారులు మరింత జవాబుదారీతనంతో వ్యవహరించాలని కలెక్టర్ పి.ప్రశాంతి సూచించారు. క లెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా స మస్యల పరిష్కారవేదికలో వివిధ ప్రాం తాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ స్వీకరించి మాట్లాడారు. పౌరసేవల విషయంలో ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనుందని అందుకు అనుగుణంగా నిర్ణీత సమ యంలో సమస్యలను పరిష్కరించాల న్నారు.పీజీఆర్ఎస్‌లో వంద అర్జీలు స్వీకరించారు. గోకవరం మండలం తం టికొండ గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించా లని ఆలయ కమిటీ సభ్యులు, అధికా రులు కలెక్టర్ ప్రశాంతికి వినతిపత్రం అందజేశారు. దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి అచ్చన్నదొర ఆధ్వర్యంలో కమిటీ సభ్యు లు బొట్టా రామకృష్ణ, చింతల నాగు, చప్పిడి వెంకటరాజు,అధికారులు సోమ వారం రాజమహేంద్ర వరంలో కలెక్ట ర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.


రోడ్‌కం రైలు బ్రిడ్జి చెంత..


రెండు బ్రిడ్జిల మధ్య బంగారు గోదారి..


కమనీయ దృశ్యం

'చిత్ర' కథా లోకం..

కెమెరా అంటేనే ఒక దృశ్య కావ్యం. కవిత, కథల్లానే కెమెరాకూ ప్రత్యేక భాష ఉంది. ఎన్నో భావాలకు అద్దంపడుతూ ఏదొక ఆవిష్కరణ చేస్తుంది. ఒక్కోసారి తనదైన సృజనతో, జీవకళతో ప్రాణం పోసే శిల్పిగా మారుతుంది. అలా అని కెమెరాకు చిక్కిన చిత్రాలన్నీ అపురూపం కాకపోవచ్చు. కానీ కొన్ని చిత్రాలు మాత్రం అజరామరాలు. ఒక్కో చిత్రం ఒక్కో కథ చెబుతుంది. మాటలకు దొరకని ఊసులెన్నిటినో మదిని తట్టి లేపి చూపెడుతుంది. అందుకనే కెమెరాను కళ్లతో పోల్చి చెబుతాం. అన్నట్టు ఈరోజు అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం. ఆ సందర్భంలో అపురూప చిత్రాల మాలిక..

గోదావరి.. చిత్రకారులకు పెద్ద కాన్వాసు. కవులకు, రచయితలకు ఓ భావోద్వేగ ఝురి. ఎందుకంటే పౌర్ణమి రోజొక అందం.. అమావాస్య చీకటి మాటునొక రసరమ్య చందం. ఎలా చూస్తే అలా గోదావరి సాక్షాత్కరిస్తుంది. అందుకే ఎంతో సాహిత్యం, సినీ గీతాలు కోకొల్లలుగా వచ్చాయి. వస్తున్నాయి. అయినా.. అనుభూతి చెందాలంటే రాసినవి, గీసినవి చూస్తేనే వస్తుందా.. కాదు.. కాదంటారు మన ఫొటోగ్రాఫర్లు. గోదావరి అందాలను ఎన్నో కోణాల్లో పట్టి చూపారెందరో. 'ఆంధ్రజ్యోతి' రాజమహేంద్రవరం స్టాఫ్ ఫొటోగ్రాఫర్ బాబి కూడా గోదావరి అందాలను తనదైన కెమెరా కళ్లతో క్లిక్‌మనిపించారిలా..


గిరిపుత్రికల జీవన సౌందర్యం




జీవన సౌందర్యం

నేడు అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం

వేయి మాటలు చెప్పలేని భావాన్ని ఒకే ఒక్క ఫొటో చెబుతుంది. ఎన్నో భావాలనే కాకుండా గతకాలపు జ్ఞాపకాలను మళ్లీ.. మళ్లీ ఆవిష్కరించే అవకాశం ఒక్క ఫొటో వల్ల సాధ్యం. మంగళవారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం. ఈ సందర్భంగా శ్రామికుల కష్టాలు, గిరి పుత్రుల శ్రమైక జీవన సౌందర్యం వంటి ఈ ఛాయా చిత్రాలివి. ఇవి వారి జీవన శైలికి అద్దంపడతాయి. గిరిజన మహిళల మనుగడకు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తాయి. కొండకోనల్లో దట్టమైన అటవీ ప్రాంతంలో గిరిజన మహిళల శ్రమైక జీవనాన్ని ప్రత్తిపాడుకు చెందిన ఫొటోగ్రాఫర్ సలాది కృష్ణ ఇటీవల గిరిజన ప్రాంతం అరకు, దుబ్రిగూడ, ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దు ప్రాంతాల్లోని గిరిజన మహిళలు, యువతులపై తీసిన చాయాచిత్రాలు వారి జీవన మనుగడ కళ్లముందు ఉంచుతాయి. గిరిజనుల సంప్రదాయ వస్త్రధారణ.. కార్మికుడి కుండల తయారీలో ఏకాగ్రత, గిరిజన మహిళల ఆహార ఉత్పత్తుల అమ్మకాలు వంటి ఎన్నో ఈ ఛాయా చిత్రాలను ఆయన తన కెమెరాలో బంధించారు.

- ఆంధ్రజ్యోతి, ప్రత్తిపాడు


ప్రకృతిలో ఒదిగిపోదామా..




కాకినాడ జిల్లా క్రీడామైదానంలో ఖోఖో ఆడుతున్న క్రీడాకారులు(ఫైల్)

క్రీడా పోటీలకు వేళాయే!

- ధ్యాన్‌చంద్ జయంతిని పండుగగా నిర్వహించేందుకు 'శాప్' సన్నాహాలు
- 22న కాకినాడలో మూడు జిల్లాలకు జోనల్ స్థాయి క్రీడా పోటీలు
- జిల్లాస్థాయి పోటీల విజేతలు అర్హులు
- రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కార్పొరేషన్(కాకినాడ)-ఆంధ్రజ్యోతి: క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈనెల 29న ధ్యానచంద్ జయంతి సందర్భంగా క్రీడా పండుగను ఘనంగా నిర్వహించేందుకు శాప్ కృషిచేస్తోంది. 22న కాకినాడలో మూడు జిల్లాలకు జోనల్‌స్థాయి, తర్వాత రాష్ట్రస్థాయి పోటీలను విజయవాడలో నిర్వహించనున్నారు.

14ఏళ్ల పైబడి 22ఏళ్లలోపు క్రీడాకారులు సత్తా చాటేందుకు జిల్లా, జోన్, రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించేందుకు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) సన్నాహాలు చేసింది. 2029లో అమరావతిలో జాతీయ క్రీడల నిర్వహణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకే రాష్ట్రవ్యాప్తంగా ఈ పోటీలు నిర్వహించనుంది. హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి వరకు దీన్ని నామమాత్రంగా జరుపుతుండగా శాప్ ఛైర్మన్ ప్రోత్సాహంతో ఈ ఏడాది ప్రత్యేకంగా రాష్ట్రవ్యాప్తంగా క్రీడా పండుగ జరపనున్నారు. మూడు దశల్లో నిర్వహించే పోటీలకు అయ్యే ఖర్చును శాప్ భరించనుంది.

కాకినాడలోనే జోనల్ స్థాయి పోటీలు

పది క్రీడాంశాల్లో స్త్రీ, పురుషులకు పోటీలు నిర్వహిస్తారు. ఇప్పటికే జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించగా ఇక్కడ గెలుపొందిన వారికి జోనల్‌స్థాయి పోటీలు నిర్వహించనున్నారు. జోనల్ విజేతలకు రాష్ట్రస్థాయి పోటీలను విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహిస్తారు. ఇటీవల కాకినాడలోని జిల్లా క్రీడామైదానం, పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడాప్రాంగణాల్లో జరిగినజిల్లాస్థాయి పోటీల్లో అధికసంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు. కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలకు జోనల్ స్థాయి పోటీలు కాకినాడ కేంద్రంగా ఈనెల 22న జరగనున్నాయి.

క్రీడా విభాగాలు

సింగిల్స్,డబుల్స్ బాక్సింగ్, ఆర్చరీ, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, హాకీ, కబడ్డీ, ఖోఖో, వెయిట్‌లిఫ్టింగ్, వాలీబాల్, అథ్లెటిక్స్ 100 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, లాంగ్ జంప్, షాట్‌పుట్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారు.

ప్రతిభను వెలికితీసేందుకే..



ఈపోటీల్లో ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు శాప్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడా అకాడమీల్లో అవకాశంకల్పిస్తారు. క్రీడల అభివృద్ధికి ఇలాంటి టోర్నమెంట్లు ఉపయోగపడతాయి. జిల్లాలో క్రీడాసంఘాల ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయుల సహకారంతో జిల్లాస్థాయి పోటీలు విజయవంతంగా జరిగాయి. జట్లసభ్యులు, క్రీడాకారులు 22న కాకినాడలో జరిగే జోనల్‌స్థాయి పోటీల్లోను, ఇక్కడి విజేతలు రాష్ట్రస్థాయి పోటీల్లోను పాల్గొంటారు.

-శ్రీనివాస్‌కుమార్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి, కాకినాడ జిల్లా

యువతకు ప్రోత్సాహం అందించేందుకు ముందుంటాం

- టీవోసీఐసీ కోఆర్డినేటర్ జ్యోత్స్న


సమావేశంలో మాట్లాడుతున్న జ్యోత్స్న

దివాన్‌చెరువు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) జీవితంలో ఏదైనా సాధించాలనే నూతన ఆలోచనలు గల యువతకు ప్రోత్సాహం అందించడానికి తాము ముందుంటామని డీఎస్ఐఆర్- టెక్నోప్రెన్యూర్ ప్రమోషన్ ప్రోగ్రాం ఔట్రీచ్ కమ్ క్లస్టర్ ఇన్నోవేషన్ సెంటర్ (టీఓసీఐసీ) కోఆర్డినేటర్ ఆచార్య పి.జ్యోత్స్న అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (డిఎస్ఐఆర్) ఎంఎస్ఎంఈ ఆవిష్కరణల ప్రోత్సాహం, వ్యవస్థాపకత అనే అంశంపై సోమవారం వర్క్‌షాప్‌ను నిర్వహించారు. దీనికి నన్నయ వీసీ ప్రసన్నశ్రీ, టిఓసిఐసి కోఆర్డినేటర్ జ్యోత్స్న ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా జ్యోత్స్న మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న వ్యక్తులు, అంకుర పరిశ్రమలకు విన్నూత్న ఆలోచనలు, సాంకేతిక పురోగతికి మద్దతు ఇవ్వడమే దీని లక్ష్యమని అన్నారు. వారికి ఆర్థిక సహకారం అందిస్తామన్నారు. డీ.ఎస్.ఐ.ఆర్., పి.ఆర్.ఐ.ఎ స్.ఎం.ల పనితీరు, వాటిద్వారా ఆవిష్కర్తలు ఏ విధంగా లబ్ధి పొందవచ్చు వంటి విషయాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వీసీ ఆచార్య ప్రసన్నశ్రీ మాట్లాడుతూ నూతనశక్తితో సృజనాత్మకత, ఆవిష్కరణ ప్రయాణాన్ని ప్రారంభిద్దామన్నారు. డీఎస్ఐఆర్ గురించి వివరించారు. వేగవంతమైన సాంకేతిక పురోగతి యుగంలో ఆవిష్కరణ అవసరమన్నారు. ఆచార్య వరదరాజు నాయుడు మాట్లాడుతూ దేశంతోపాటు ప్రపంచ దేశాలలోనూ నూతనాలోచనలను ఆవిష్కరణలను ఆచరణలోకి తీసుకు వచ్చినవారే ఉన్నతశిఖరాలకు చేరుకున్నారన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, స్కిల్ డవలప్‌మెంట్ కోఆర్డినేటర్ బి.జగన్మోహనరెడ్డి. విశ్వవిద్యాలయ అధికార్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టోసిక్ ప్రిజం కార్యక్రమం

జేఎన్టీయూకే,ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): వర్శిటీలోని అలూమ్ని ఆడిటోరియంలో యూసీఈకే ఆధ్వర్యంలో సోమవారం టోసిక్ ప్రిజం కార్యక్రమాన్ని నిర్వహించారు. టోసిక్ ప్రిజం సమన్వయకర్త పి.జ్యోత్స్న ప్రధానవక్తగా హాజరై విద్యార్థులకు టోసిక్ ప్రిజం లక్ష్యాలు, అవకాశాలు గురించి వివరించారు. ప్రిజం పథకం సృజనాత్మక ఆలోచనలున్న వ్యక్తులకు, వారి ఆలోచనలకు వ్యాపారాత్మక మోడళ్లగా మార్చుకునేందుకు అవసరమైన సహాయాన్ని అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహన్‌రావు, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఏపీకి ఆన్‌షోర్- ఆఫ్‌షోర్ ప్రాజెక్టుల్లో

రూ.1.61 లక్షల కోట్ల పెట్టుబడులు

- రాజ్యసభలో సతీష్‌బాబు ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం


రాజ్యసభలో మాట్లాడుతున్న ఎంపీ సతీష్‌బాబు

కాకినాడసిటీ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌కు ఆన్‌షోర్-ఆఫ్‌షోర్ ప్రాజెక్టుల్లో 19.25 బిలియన్ అమెరికన్ డాలర్లు (రూ.1.61లక్షల కోట్లు) పెట్టుబడులు వచ్చాయని రాజ్యసభలో ఎంపీ సతీష్‌బాబు అడిగిన ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం, నాచురల్ గ్యాస్ శాఖ మంత్రి సురేష్ గోపి సమాధానమిచ్చారు ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా-గోదావరి బేసిన్ సహా పలు ఆన్‌షోర్-ఆఫ్‌షోర్ ఆయిల్, గ్యాస్ అన్వేషణ, ఉత్పత్తి ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. ముఖ్యంగా కేజీ-డీడబ్ల్యు ఎన్-98/2 క్లస్టర్-టు ప్రాజెక్టు దాదాపు పూర్తయి భారీస్థాయిలో ఆయిల్, గ్యాస్ ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటివరకు ఆన్‌షోర్ ప్రాజెక్టుల్లో యుఎస్‌డీ 265.67 మిలియన్, ఆఫ్‌షోర్ ప్రాజెక్టుల్లో యుఎస్‌డీ 18,979.14 మిలియన్ పెట్టుబడులు జాయింట్ వెంచర్స్ రూపంలో వచ్చాయని తెలిపారు. మొత్తంగా యుఎస్‌డీ 19.25 బిలియన్ (రూ.1.61లక్షల కోట్లు) పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చినట్టు వెల్లడించారు. ఈ రంగంలో పెట్టుబడులు ఆకర్షించడానికి, ఉత్పత్తి వేగవంతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం పలు సంస్కరణలు చేపట్టినట్లు మంత్రి వివరించారని ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి వచ్చిన ప్రకటనలో తెలిపారు.

మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో

అలాగే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఢిల్లీ పర్యటనలో రాజ్యసభ సభ్యుడు సానా సతీష్‌బాబు సహా పలువురు ఎంపీలు కేంద్ర మంత్రులు కేంద్ర ఎరువులు- రసాయనాలశాఖ మంత్రి జేపీ నడ్డాను, కేంద్ర రహదారి రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడులను ఎంపీలు కలిశారు. అలాగే కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్‌ను టీడీపీ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు.

స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్ 2.0 ఎక్స్‌పోజర్ స్టడీ టూర్‌కి కాకినాడ హెల్త్ ఆఫీసర్ ఎంపిక


హెల్త్ ఆఫీసర్ డాక్టర్ డి.పృథ్వి చరణ్

కార్పొరేషన్(కాకినాడ), ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వచ్ఛభారత్ మిషన్-అర్బన్ 2.0సర్క్యులర్ ఎకానమీ దృష్టిలో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్‌డబ్ల్యుఎం) కార్యక్రమాలను మరింత బలోపేతం చేసేందుకు ఈనెల 19 నుంచి 23 వరకు ఎక్స్‌పోజర్ స్టడీ టూర్ నిర్వహించనుంది. ఈ టూర్‌లో పాల్గొనడానికి కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్విచరణ్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. రాజస్థాన్‌లో మూడురోజులపాటు జరిగే ఈ స్టడీ టూర్‌లో తడి, పొడి వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్లు, సీబీజీ ప్లాంట్లు, సిఅండ్‌సి వ్యర్థాల ప్లాంటు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, అలాగే ఈ వేస్ట్, స్లాటర్ వ్యర్థాలు, కోడి వ్యర్థాల ప్రాసెసింగ్ సౌకర్యాలను పరిశీలించనున్నారు. ఇతర రాష్ట్రాల యూఎల్‌బీల సౌకర్యాలను సందర్శించి స్థానిక అధికారులతో సమావేశమై వివిధ సామర్థ్యాల ప్లాంట్లను అధ్యయనం చేసి ఆంధ్రప్రదేశ్‌లో అమలుచేయదగిన ఉత్తమ పద్ధతులపై వివరణాత్మక నివేదిక సిద్ధం చేశారు.

సమాజాభివృద్ధిలో

కార్పొరేట్ సంస్థలు భాగస్వామ్యం కావాలి

- ఓఎన్జీసీ ఉన్నతాధికార్లతో భేటీ
- రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సుభాష్

రాజమహేంద్రవరం,ఆగస్టు18(ఆంధ్ర జ్యోతి) సమాజాభివృద్ధిలో కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం అవసరమని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాస్ తెలిపారు. స్థానిక ఓఎన్జీసీ బేస్ కాంప్లెక్స్‌లో సోమవారం ఆయన అసెట్ మేనేజర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.ముఖర్జీ, సీజీఎం రామారావు, డైరెక్టర్ అజిత్‌సింగ్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఓఎన్జీసీ పరితీరును అడిగి తెలుసుకోడంతో పాటు సీఎస్ఆర్ ఫండ్స్ వినియోగం గురించి ఆరా తీశారు. రామచంద్రపురం నియోజకవర్గంలో సుమారు రూ.2కోట్ల వరకూ సీఎస్ఆర్ నిధులలో కొన్ని పనులు ప్రతిపాదించినట్టు దానికి ఓఎన్జీసీ సహకారం అందించాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, వృత్తినైపుణ్య శిక్షణ ఇవ్వడానికి ఇంటర్న్‌షిప్ అవకాశం ఇవ్వాలని సూచించారు. ఓఎన్జీసీ ఈడీ ముఖర్జీ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో తమవంతు పాత్ర పోషిస్తున్నామని, ప్రభుత్వానికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందని చెప్పారు. రాష్ట్ర మంత్రిగానే కాకుండా వ్యక్తి గతంగా పలు సేవా కార్యక్రమాలు మంత్రి నిర్వహించడం పట్ల అధికారులు ఆయనను అభినందించారు. మొదట పుష్పగుచ్ఛం ఇచ్చిన మంత్రి సుభాష్‌కు స్వాగతం పలికారు.


పుష్పగుచ్ఛం ఇచ్చిన మంత్రి సుభాష్‌కు స్వాగతం పలుకుతున్న ఓఎన్జీసీ ఈడీ ముఖర్జీ

దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ పురస్కార ప్రదానోత్సవం

- డాక్టర్ చిరంజీవినీ కుమారికి మరణానంతరం పురస్కారం ప్రదానం


చిరంజీవినీకుమారి కుమారులకు పురస్కారాన్ని అందజేస్తున్న డాక్టర్ భారతలక్ష్మి

కాకినాడరూరల్, ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధురాలు పద్మవిభూషణ్ డాక్టర్ దుర్గాభాయ్‌దేశ్‌ముఖ్ పురస్కార ప్రదానోత్సవంను సోమవారం ఇంద్రపాలెం లాకుల వద్దగల ఐడియల్ డిగ్రీకళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. అఖిలభారత మహిళాసమాఖ్య నెలకొల్పిన ఈ పురస్కారాన్ని విద్యావేత్త, మహిళాసమాఖ్య పూర్వఅధ్యక్షురాలు డాక్టర్ పి.చిరంజీవినీకుమారి మహిళాసాధికారత రంగంలో చేసిన కృషికి గుర్తింపుగా మరణానంతరం ఈ అవార్డును ఆమెకు ప్రధానం చేశారు. సమాఖ్య అధ్యక్షురాలు డాక్టర్ భారతలక్ష్మి చేతులమీదుగా చిరంజీవినీకుమారి కుమారులు డాక్టర్ పి.గోపాల్, ఐడీయల్ కళాశాలల కార్యదర్శి, కరస్పాండెంట్ పీఎస్ఎస్ కిరణ్ తల్లి తరపున పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కేఎస్‌పీఎల్ డైరెక్టర్ ఎం.మురళీధర్, డాక్టర్ ఆలపాటి శ్రీనివాస్, డాక్టర్ రత్నగిరి ఉష, డాక్టర్ చందన, రాధికా కృపలాని, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సత్యనారాయణ, మీనాక్షి, పద్మజ, దుర్గాంబ, శ్రీదేవి, భానుమతి పాల్గొన్నారు.

రమాదేవి సిద్ధాంత వ్యాసానికి పీహెచ్‌డీ



జేఎన్టీయూకే, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు గుత్తా రమాదేవి సిద్ధాంత వ్యాసానికి పీహెచ్‌డీగా జేఎన్టీయూకే ఆమోద ముద్ర లభించింది. ఇన్వెస్టిగేషన్ ఆన్ బయోలాజికల్ యాక్టివిటీస్ ఆఫ్ పాలియజోల్ ట్రాన్సిషన్ మెటల్ కాంప్లెక్సెస్ అనే అంశంపై ఆమె తన సిద్ధాంత వ్యాసాన్ని విజయనగరంలోని ఎంవీజీఆర్ ఇంజనీరింగ్ కళాశాల రసాయన శాస్త్రం విభాగం అసోషియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అబ్దుల్ రజాక్ పర్యవేక్షణలో సమర్పించారు. రమాదేవికి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు రసాయన శాస్త్రంలో చేసిన పరిశోధనకు గానూ లభించింది.

21న వీరేశ్వరస్వామికి లక్ష రుద్రాక్ష పూజ

ఐ.పోలవరం, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): మురమళ్ళ శ్రీభద్రకాళీసమేతవీరేశ్వరస్వామికి ఈనెల21న శ్రావణ బహుళ త్రయోదశి గురువారం సందర్భంగా లక్ష రుద్రాక్ష పూజ నిర్వహించనున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కాశీ నుంచి తీసుకొచ్చిన రుద్రాక్షలతో స్వామికి లక్ష రుద్రాక్షార్చన, అమ్మవారికి కుంకుమ పూజ నిర్వహిస్తారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు దంపతులు పాల్గొననున్నారు. ఈపూజలో పాల్గొనదలచిన వారు రూ.250 చెల్లించి టిక్కెట్ తీసుకోవాలని ఆలయ అధికారులు తెలిపారు. పూజలో పాల్గొన్న భక్తులకు ఈనెల22న దేవాలయంలో రుద్రాక్షల ప్రసాదం అందిస్తారు. పూజ ఏర్పాట్లను ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ పర్యవేక్షిస్తున్నారు.

వారాహి అమ్మవారి ఆలయాన్ని గ్రామస్థులకే అప్పగించాలి

- కాకినాడ కలెక్టరేట్ ఎదుట నిరసన

కలెక్టరేట్(కాకినాడ),ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): దేవదాయశాఖ స్వాధీనం చేసుకున్న కాకినాడరూరల్ కొవ్వూరులో వారాహి అమ్మవారి ఆలయ నిర్వహణ గ్రామస్థు లకే అప్పగించాలని కాకినాడ కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా చేశారు. ఈమేరకు కాళ్ల వీరభద్రరావు కుమార్తె పద్మ లక్ష్మీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంతమంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆలయాన్ని దేవదాయశాఖ స్వాధీనం చేసుకుందన్నారు. దీన్ని తిరిగి తామే నిర్వహించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్‌కు వినతిపత్రం ఇచ్చారు. అలాగే గ్రామస్థులకే వారాహి అమ్మవారి గుడి నిర్వహించే అధికారం ఇవ్వాలని గ్రామ ప్రజలు ఒక తీర్మానాన్ని చేశారు.

వారాహి అమ్మవారి ఆలయ ఆదాయం లెక్కింపు

కాకినాడరూరల్, ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): రూరల్‌మండలం కొవ్వూరులోని దేవదాయ ధర్మదాయశాఖ పరిధిలోగల శ్రీ వారాహి అమ్మవారి ఆలయ శని, ఆదివారాలకు సంబంధించిన ఆదాయాన్ని ఇన్‌చార్జి ఈవో ఆర్.సౌజన్య ఆధ్వర్యంలో రూరల్ మండలం జనసేన అధ్యక్షుడు కరెడ్ల గోవిందు పర్యవేక్షణలో సోమవారం సాయంత్రం లెక్కించారు. మొత్తం ఆదాయం రూ.1,16,140 వచ్చిందని ఈవో తెలిపారు. ఈకార్యక్రమంలో బుజ్జి, సతీష్, చిన్నీ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వరద ఉధృతి

- ఎడతెరిపి లేకుండా వర్షాలు
- ఏజెన్సీలో నిండు కుండల్లా వాగులు
- జల దిగ్బంధంలో 16 గ్రామాలు
- నాటు పడవలపై ప్రయాణాలు
- పరిస్థితిని సమీక్షిస్తున్న పీవో, ఏఎస్పీలు


చింతూరు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న శబరి నది

చింతూరు, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఎగువ రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, ఒడిస్సాలో మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో అల్లూరి జిల్లా చింతూరులో శబరి, సీలేరు నదులు ఉధృతం ప్రవహిస్తున్నాయి. కూనవరం వద్ద గోదావరి ఎగ పోటుతో సోమవారం వాగులు, వంకలు నిండు కుండల్లా దర్శనమించాయి. దీంతో ఏపీ మీదుగా ఒడిస్సా వెళ్లే 326 జాతీయ రహదారిపై చింతూరు కుయుగూరుల వద్ద వరద నీరు భారీగా చేరింది. చింతూరు నుంచి భద్రాచలం వెళ్లే 30వ నెంబరు జాతీయ రహదారిపై వరద నీరు భారీగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో 326వ నంబరు జాతీయ రహదారిపై పూర్తిగా రాకపోకలు నిలిచిపోగా 30వ నంబరు జాతీయ రహదారిపై సాహసించి రాకపోకలు సాగిస్తున్నారు. చింతూరు, వరరామచంద్ర పురం మండలాల నడుమ సోకిలేరు, చీకటి వాగులు పొంగి పొర్లుతున్నాయి. దీంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. చింతూరు మండలంలో 16గ్రామాలు జలదిగ్బంధం అయ్యాయి. దీంతో ప్రజలు నాటు పడవలపై ప్రయాణాలు సాగిస్తున్నారు. సోమవారం సాయంత్రం భద్రాచలం వద్ద గోదావరి 38.20 అడుగులు, కూనవరం వద్ద గోదా వరి 32, చింతూరు వద్ద శబరి 33 అడుగుల మేర ప్రవహి స్తున్నాయి. వరద పరిస్థితిని చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్, ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా సమీక్షిస్తున్నారు. వాగులపై ప్రయాణించవద్దని ప్రజలకు సూచించారు. చింతూరు డివిజన్ వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలకు చెందిన 16మంది గర్భిణులను ఆసుపత్రులకు తరలించినట్టు డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ పుల్లయ్య 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.


సోకిలేరు వాగు ఉధృతిని పరిశీలిస్తున్న చింతూరు ఐటీడీఏ పీవో, ఏఎస్పీ


సోకిలేరు వాగుపై నాటు పడవలో గర్భిణుల ప్రయాణం

వరద నీటిలోనే గండిపోశమ్మ ఆలయం


దేవీపట్నంలో ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

దేవీపట్నం, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంలో 2 రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో జనజీవనం స్తంభించింది. వ్యాపారులు, రైతు కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల సమీపంలో ఉన్న వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. దీనికి తోడు గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో గోదావరి పరీవాహక ప్రాంతాలైన కొండమొదలు నుంచి పోశమ్మగండి వరకు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. మాతృశ్రీ గండిపోశమ్మ అమ్మవారి ఆలయం వరద నీటిలోనే ఉంది. దండంగి-రావిలంక ప్రధాన రోడ్డుపై భారీగా వరద నీరు చేరుకుంది.


గండిపోశమ్మ ఆలయం

గోదావరి పరవళ్లు

కాటన్ బ్యారేజ్ నుంచి 6,07,682 క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల


పుష్కర్‌ఘాట్ వద్ద గోదావరి నీటిమట్టం


ధవళేశ్వరంలో కాటన్ బ్యారేజ్ గేట్ల ద్వారా ప్రవహిస్తున్న వరద నీరు

ధవళేశ్వరం, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహంతో తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద గోదావరి పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోంది. సోమవారం ఉదయం 4.38లక్షల క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల చేయగా సాయంత్రానికి కాటన్ బ్యారేజ్ మొత్తం గేట్లను పూర్తిగా ఎత్తివేసి ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాన్ని వచ్చింది వచ్చినట్టే దిగువకు వదిలివేస్తున్నారు. సోమవారం సాయంత్రానికి కాటన్ బ్యారేజ్ ద్వారా 6,07,682 క్యూసెక్కులు సముద్రంలోకి ప్రవహిస్తోంది. దీంతో ధవళేశ్వరం వద్ద గోదావరి నీటి మట్టం 9.10 అడుగులుగా నమోదయింది. కాగా ఎగువన భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం పెరుగుదల నెమ్మదించి సాయంత్రానికి 37.70 అడుగులకు చేరుకుంది. ఎగువన కాళేశ్వరం, పేరూరు, దుమ్ముగూడెం వద్ద నీటి మట్టం తగ్గుముఖం పట్టింది.

ఆల్ క్లియర్ పొజిషన్ ఎందుకు?

ఎగువ నుంచి భారీగా వరద ప్రవాహం వస్తున్న సమయంలోనే మొత్తం కాటన్ బ్యారేజ్ గేట్లను పూర్తిగా ఎత్తివేసి (ఆల్ క్లియర్ పొజిషన్) వచ్చిన ప్రవాహాన్ని వచ్చినట్టు దిగువకు వదిలి వేస్తూ ఉంటారు. ప్రస్తుతం అటువంటి పరిస్థితి లేకుండానే ఆల్ క్లియర్ పొజిషన్‌లో కాటన్ బ్యారేజ్ గేట్లు ఎత్తి వరద నీటిని సముద్రంలోకి వదిలివేయాల్సిన పరిస్థితి ఏమిటో అధికారులకే తెలియాలి.


గొల్లప్రోలు పట్టణ శివారు రహదారి, పంటపొలాలను ముంచెత్తిన సుద్దగడ్డ వరద నీరు

సుద్దగడ్డ, చౌటుకాలువలకు పోటెత్తిన వరద

గొల్లప్రోలు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలులో సుద్దగడ్డ, చౌటుకాలువలకు వచ్చిన వరద ఉధృత రూపం దాల్చింది. పంటపొలాలు, రహదారులను వరద నీరు ముంచెత్తింది. రెండు వేల ఎకరాల్లో వరి, పత్తి పంటకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. ఇది మరింతగా పెరిగే అవకాశం ఉంది. గొల్లప్రోలు వద్ద గల సుద్దగడ్డ(కొండ)కాలువ, చెందుర్తి సెంటర్ వద్ద గల చౌటు కాలువలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. గొల్లప్రోలు పట్టణ శివారు కొత్తకాలనీకి వెళ్లే రహదారి పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకుంది. వరద నీటిలో నుంచే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. వరదల కారణంగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు నిచ్చెనపై నుంచి నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిని దాటి వెళ్లి తాగునీరు తెచ్చుకుంటున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకూ సుద్దగడ్డ, చౌటు కాలువల వరద ఉధృతి పెరుగుతూనే ఉండడం ఆందోళన కలిగిస్తోంది. వరదల కారణంగా గొల్లప్రోలు, సీతానగరం, లక్ష్మీపురం, చేబ్రోలు, చెందుర్తి, తాటిపర్తి, చినజగ్గంపేట తదితర ప్రాంతాల్లో 3వేల ఎకరాలకుపైగా వరి, పత్తి, కాయగూరలు తదితర పంటలు ముంపునకు గురయ్యాయి. ఇందులో 2 వేల ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయాధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఇది మరింతగా పెరిగే అవకాశం ఉందని వారు అభిప్రాయపడ్డారు.

2వేల ఎకరాల్లో వరి, పత్తి పంటలకు నష్టం

రహదారులపై వరద నీరు

సుద్దగడ్డ, చౌటుకాలువలకు వరదతో గొల్లప్రోలు-తాటిపర్తి, చెందుర్తి-తాటిపర్తి, ఎన్‌హెచ్216-చెందుర్తి, చేబ్రోలు-మల్లవరం, గొల్లప్రోలు శివాలయం మాన్యం రహదారులపై నీరు ప్రవహిస్తోంది. నీటి ఉధృతితో గొల్లప్రోలు-తాటిపర్తి పంచాయతీరాజ్ రహదారిపై రాకపోకలు నిలిపివేశారు.

నాయకులు, అధికారుల పర్యటన

సుద్దగడ్డ వరద కారణంగా గొల్లప్రోలు కొత్తకాలనీ వద్ద గల పరిస్థితిని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, కాకినాడ ఆర్డీవో మల్లిబాబు తదితరులు పరిశీలించారు. ముంపు బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ముంపు ప్రాంతాల్లో గొల్లప్రోలు తహశీల్దారు గోపాలకృష్ణ, పిఠాపురం సీఐ శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్‌ఐ రామకృష్ణ తదితరులు పర్యటించారు.

వీధి కుక్కల దాడిలో పదేళ్ల బాలుడికి గాయాలు

అనపర్తిలో ఘటన


గాయపడ్డ బాలుడు సాత్విక్

అనపర్తి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): తూర్పుగోదావరి జిల్లా అనపర్తి తహశీల్దార్ కార్యాలయ సమీపంలో సోమవారం మధ్యాహ్నం వీధి కుక్కల దాడిలో సాత్విక్ (10) తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం పాఠశాలలకు సెలవు కావడంతో స్నేహితులతో బయటకు వచ్చిన సాత్విక్‌పై వీధి కుక్కలు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాయి. సాత్విక్ కేకలు వేయడంతో స్థానికులు కుక్కలను చెదరగొట్టడంతో బాలుడికి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. దీంతో వెంటనే చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందించారు.

చించినాడ-దిండి వంతెన మరమ్మతులు ప్రారంభం



చించినాడ-దిండి వంతెన మరమ్మతుల్లో నిమగ్నమైన సిబ్బంది, నిలిచిపోయిన కళాశాలల బస్సులు

మలికిపురం, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): చించినాడ-దిండి వద్ద వశిష్ట నదిపై 2 దశాబ్దాల క్రితం నిర్మించిన వంతెన మరమ్మతులను సోమవారం ప్రారంభించారు. ఉదయం నుంచి వంతెనపై రాకపోకలు పూర్తిగా నిలిపివేస్తామని ముందస్తుగా ప్రకటించారు. అయితే భారీ వర్షం కురవడంతో మధ్యాహ్నం వరకు పనుల జోలికి వెళ్లలేదు. మధ్యాహ్నం 2 గంటల నుంచి వంతెనకు ఇరువైపులా పాదచారులను సైతం నిలిపివేశారు. నదిలో వంతెనకు సంబంధించిన 14 పిల్లర్ బేరింగులను కొలతలు వేసే పని చేపట్టారు. పార్ట్ పీటీఎఫ్ బేరింగులు అమర్చవలసి ఉందని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. సుమారు 150 మంది వరకు పనులు చేస్తున్నట్టు చెప్పారు. సిబ్బంది వంతెన పియర్స్‌ను పైకి ఎత్తి తద్వారా కొలతలు సేకరించి తదుపరి బేరింగులు అమరుస్తామని తెలిపారు. మళ్లీ గురువారం వంతెనపై రాకపోకలు పూర్తిగా నిలిపివేస్తామన్నారు. వంతెనపై మోటారుసైకిళ్లు, పాదచారులు, చిన్నవాహనాలను నిలిపివేయడంతో వందలాది ప్రయాణికులు వంతెన వద్దకు వచ్చి తిరిగి వెళ్తున్నారు. హైవే సిబ్బంది ఇరువైపులా ఎటువంటి వాహనాలు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు ఏర్పాటు చేశారు. త్వరితగతిన మరమ్మతులు పూర్తి చేసి వంతెనను అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

ఫెయిల్ అయ్యాడని తండ్రి మందలింపు..
ఉరివేసుకున్న ఇంజనీరింగ్ విద్యార్థి

రాయవరం, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్‌లో సబ్జెక్టులో ఫెయిల్ అయిన కారణంగా తండ్రి మందలించాడనే కోపంతో విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం పసలపూడి గ్రామంలో జరిగింది. సోమవారం రాయవరం ఎస్‌ఐ డి.సురేష్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం... కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం పటవల గ్రామానికి చెందిన దంగేటి వెంకటరమణ(19) పసలపూడిలో తన అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటూ రామచంద్రపురంలో ఒక ప్రైవేటు కళాశాలలో ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. బీటెక్ మొదటి సంవత్సరంలో కొన్ని సబ్జెక్టుల్లో ఫెయిల్ కావడంతో తండ్రి మందలించాడనే కోపంతో పసలపూడి అమ్మమ్మ ఇంటికి తిరిగి వచ్చి వెదురుపాక-పసలపూడి రోడ్డులో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తండ్రి దంగేటి భద్రం ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

అటవీశాఖ బీట్ ఆఫీసర్ సస్పెన్షన్

దేవీపట్నం, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంలో దేవారం అటవీశాఖ బీట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న మహిళా ఉద్యోగిని సోమవారం సస్పెండ్ చేసినట్టు ఇందుకూరు రేంజ్ అధికారి కొండలరావు తెలిపారు. ఇటీవల కలప వ్యాపారుల వద్ద లంచం తీసుకుంటూ మీడియా కంటపడడంతో ఈ విషయం సోషల్ మీడియాలో హల్‌చల్ అయింది. దీంతో సీరియస్ అయిన ఉన్నతాధికారులు విచారణ నిర్వహించి ఆఫీసర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

పెళ్లై మూడు నెలలు కాకుండానే..
యువకుడి ఆత్మహత్య

కోనసీమ జిల్లా మోదుకూరులో సంఘటన


లింగాల శేషు (ఫైల్)

ఆలమూరు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మోదుకూరులో యువకుడు ఉరిపోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆలమూరు ఎస్‌ఐ జి.నరేష్ తెలిపిన వివరాల ప్రకారం... తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం చిన్నాయిగూడెం గ్రామానికి చెందిన లింగం శేషు (25) ఆలమూరు మండలం మోదుకూరు గ్రామానికి చెందిన గుంటూరి సుశీల ప్రేమించుకున్నారు. వారి వివాహానికి శేషు తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో మే 29న వివాహం చేసుకుని మోదుకూరులో సుశీల ఇంటికి వచ్చారు. మోదుకూరులో మరో ఇంట్లో కాపురం ఉంటున్నారు. ఆదివారం మధ్యాహ్నం సుశీల, శేషు చర్చికి వెళ్లి ఇంటికి వచ్చారు. అనంతరం సాయంత్రం శేషు ఇంట్లోని ఫ్యాన్‌కి ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు భార్య సుశీల ఫిర్యాదు చేసినట్టు ఎస్‌ఐ నరేష్ తెలిపారు. కేసు నమోదు చేసి సోమవారం మృతదేహానికి శవపరీక్ష నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

చిన్నాయిగూడెంలో విషాదఛాయలు

దేవరపల్లి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): యువకుడి మృతితో తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం చిన్నాయిగూడెంలో విషాదఛాయలు అలముకున్నాయి. గ్రామానికి చెందిన లింగాల రాము, సుబ్బలక్ష్మి దంపతుల కుమారుడు శేషు మృతిచెందడంతో తల్లిదండ్రులు విలపిస్తున్నారు. వారు మాట్లాడుతూ తమ కుమారుడు శేషు ఆత్మహత్య చేసు కునేంత పిరికివాడు కాదని, దీనిపై పూర్తి విచారణ చేసి న్యాయం చేయాలని కోరుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం చిన్నాయిగూడెం తీసుకొచ్చారు.

నకిలీ కరెన్సీ తయారీ కేసులో
ముగ్గురికి యావజ్జీవం

కొవ్వూరు, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): నకిలీ కరెన్సీ తయారు చేసిన కేసులో ముగ్గురు నిందితులకు ప్రిన్సిపల్ సీనియర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి జీవీఎల్ సరస్వతి యావజ్జీవ (14 సంవత్సరాల జైలు) శిక్ష, రూ.10 వేలు జరిమానా విధించినట్టు కొవ్వూరు రూరల్ ఎస్‌ఐ కె.శ్రీహరిరావు సోమవారం తెలిపారు. వివరాల ప్రకారం.. 2013లో తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం ఐ.పంగిడి గ్రామంలో నకిలీ కరెన్సీ తయారుచేస్తుండగా అప్పటి ఎస్‌ఐ ఎం.అర్జునరాజు దాడి చేసి పంగిడికి చెందిన చదలవాడ అనీల్‌కుమార్, తాడి వెంకటరెడ్డి, నర్సీపట్నంకు చెందిన తోమండ్ర రంజిత్‌సింగ్, ఏలూరుకు చెందిన ఎల్లంపల్లి శ్రీనివాసరావు, తిగిరిపల్లి వెంకటేశ్వరరావు, మండా నాగిరెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. కేసు విచారణలో జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ పర్యవేక్షణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోర్టు మోనిటరింగ్ టీం డీఎస్పీ జి.దేవకుమార్, రూరల్ సీఐ కె.విజయ్‌బాబు ఆధ్వర్యంలో ఎస్‌ఐ కె.శ్రీహరిరావు, కోర్టు కానిస్టేబుళ్లు భవానిప్రసాద్, మేఘనాథం సహకరించగా ప్రాసిక్యూషన్ తరపున పీపీ వెంకటరమణ వాదనలు వినిపించారు. నేరం రుజువు కావడంతో అనీల్‌కుమార్, రంజిత్‌సింగ్, ఎల్లంపల్లి శ్రీనివాసరావుకు ఒక్కొక్కరికి 14 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ జడ్జి సరస్వతి తీర్పునిచ్చారు. తాడి వెంకటరెడ్డి, తిగిరిపల్లి వెంకటేశ్వరరావు, మండా నాగిరెడ్డి మృతిచెందినట్టు ఎస్‌ఐ తెలిపారు.

పంటకాల్వలోకి ఒరిగిన ఓఎన్జీసీ ఆయిల్ ట్యాంకర్


ఎస్.యానాం సమీపంలో ప్రధాన పంటకాల్వలోకి ఒరిగిన ఆయిల్ ట్యాంకర్

ఉప్పలగుప్తం, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్.యానాం సమీపంలోని జల్లివారిపేట సమీపంలో సోమవారం ఉదయం ఓఎన్జీసీ ఆయిల్ ట్యాంకర్ పంటకాల్వలోకి ఒరిగింది. ట్రాక్టర్‌ను తప్పించే సమయం లో ఈ ప్రమాదం జరిగినట్టు స్థానికులు చెప్తున్నారు. ట్యాంకర్ జల్లివారిపేట అన్‌లోడింగ్ పాయింట్‌కు వస్తుండగా ఈ సం ఘటన జరిగింది. ట్యాంకర్‌లో పూర్తిస్థాయిలో క్రూడాయిల్ ఉండడంతో ట్యాంకర్‌ను యథాస్థితికి తెచ్చేందుకు సాయంత్రం వరకు వేచిచూడాల్సి వచ్చింది. రోజంతా ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడ్డాయి. వాహనాలను చల్లపల్లి- ఎస్.యానాం బైపాస్ రహదారికి మళ్లించారు. ట్యాంకర్‌లోని క్రూడాయిల్‌ను అన్‌లోడ్ చేసేందుకు సాయంత్రం నుంచి చర్యలు ప్రారంభమయ్యాయి.

వివాహిత ఆత్మహత్యాయత్నం

కాపాడిన సామర్లకోట ట్రాఫిక్ పోలీసులు


సామర్లకోటలో వివాహితను రక్షించి కౌన్సిలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ ఎస్‌ఐ గరగారావు

సామర్లకోట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా సామర్లకోట అయిదు తూములు సమీపాన రైలు పట్టాలపై ఆత్మహత్యకు యత్నించిన వివాహితను ట్రాఫిక్ పోలీసులు కాపాడి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు. సామర్లకోట జగ్గమ్మగారిపేటకు చెందిన పోలవరపు నూకరత్నానికి తునికి చెందిన దుర్గాప్రసాద్‌తో వివాహం కాగా తన భర్త తనను సరిగా చూసుకోకపోవడమే గాకుండా తరచూ వేధింపులకు పాల్పడుతుండడంతో సామర్లకోటలో ఉన్న తన సవతి తల్లి వద్ద సోమవారం తనగోడు విన్నవించుకున్నప్పటికీ పెడచెవిన పెట్టింది. దీంతో తన గోడు ఎవరికి చెప్పుకున్నా ఫలితం ఉండదని భావించి జీవితంపై విరక్తి చెంది నూకరత్నం రైలు పట్టాల వద్దకు చేరింది. అదే సమయంలో కాకినాడ రోడ్డులో గుంతలు పూడ్చేందుకు ట్రాఫిక్ ఎస్‌ఐ అడపా గరగారావు సిబ్బంది సన్యాసిరావు, ఈశ్వరరావు, రంగారావుతో కలిసి పనులు చేస్తూ పట్టాలపై మహిళ అనుమానాస్పదంగా ఉండడాన్ని గుర్తించి హుటాహుటిన చేరకుని రైలు పట్టాల వద్ద నుంచి రోడ్డుపైకి తీసు కొచ్చారు. ఆమెను విచారించగా భర్త వేధింపులు, సవతి తల్లి వివక్షతతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యా యత్నానికి నిర్ణయించుకున్నట్లు వివరించింది. చావే సమస్యలకు పరిష్కారం కాదని పునరాలోచన చే యాలంటూ ఆమెకు ఎస్‌ఐ గరగారావు కౌన్సిలింగ్ ఇచ్చి మానసిక ధైర్యం కల్పించారు. కుటుంబసభ్యులను ట్రాఫిక్ పోలీస్టేషన్‌కు రప్పించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి నూకరత్నాన్ని క్షేమంగా కుటుంబసభ్యులకు అప్పగించారు. ట్రాఫిక్ పోలీసుల కృషిని పలువురు అభినందించారు.

రాజమహేంద్రవరం

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి

జాతీయ జెండాపై జగన్‌కు గౌరవం లేదు


సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వాసు

ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): జాతీయ జెండాపై జగన్‌కు గౌరవం లేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. స్థానిక త్యాగరాజ నారాయణ సేవా సమితి ప్రాంగణంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 15న జాతీయ జెండాను ఎగురవేయడం ప్రతీ భారతీయుడి బాధ్యత అని, దానిని జగన్‌రెడ్డి విస్మరించి తన కార్యాలయం వద్ద కూడా జెండాను ఎగురవేయలేదని అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో ఓటమితో మాజీ సీఎం మతిస్థిమితం కోల్పోయి జాతీయజెండా ఆవిష్కరణ కూడా చేయలేని స్థితిలో ఉన్నారా అని ధ్వజమెత్తారు. తన కంటే వయసులోను, నే రాజకీయ జీవితంలోను పెద్దవారైన సీఎం చంద్రబాబు పట్ల అమర్యాదగా మాట్లాడుతూ పిచ్చి ప్రేలాపన పేలడం మానుకోవాలని హితబోధ చేశారు.

సీఎంఆర్ఎఫ్ పంపిణీ

వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల్లో మెరుగైన శస్త్ర చికిత్సలు చేయించుకున్న 34 మందికి సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే వాసు అందజేశారు. లబ్ధిదారులకు మంజూరైన రూ.16,91,876 విలువ చేసే చెక్కులను బాధితులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో వైద్యసేవలు మెరుగుపరిచామని చెప్పారు. గతంలో 600 ఉన్న ఓపీ సేవలు ప్రస్తుతం 1800కు పెరిగిందని చెప్పారు. ఏ కుటుంబం ఇబ్బందిలో ఉన్నా ఆ ఇంటి పెద్దకొడుకుగా సీఎం చంద్రబాబు ఆ కుటుంబాన్ని ఆదుకుంటున్నారని అన్నారు. సమావేశంలో శెట్టిబలిజ కార్పొరేషన్ స్టేట్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, నాయకులు వై.శ్రీను, యెనుముల రంగబాబు, కాశి నవీన్‌కుమార్, మజ్జి రాంబాబు, రెడ్డి మణేశ్వరరావు, బుడ్డిగ రాధ, ఉప్పులూరి జానకీరామయ్య, తవ్వా రాజా, జామి సత్యనారాయణ నల్లం శ్రీను, బుడ్డిగ రవి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలందించాలి

నియోజకవర్గంలోని సొసైటీ చైర్మన్లు, సభ్యులతో సమావేశంలో ఎమ్మెల్యే గోరంట్ల


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల

రాజమహేంద్రవరం రూరల్ 18 (ఆంధ్రజ్యోతి): సొసైటీల పరిధిలోని రైతులకు, ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలందించాలని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. ఆయన నివాసంలో నియోజకవర్గ పరిధిలోని 9 సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ చేసిన నిర్వాకం వల్ల సహకార వ్యవస్థ నిర్వీర్యమైందన్నారు. సొసైటీల ద్వారా అందించే ఎరువులు, నిత్యావసర వస్తువుల అమ్మకాలు, రైతులకు అందించే రుణాలు తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. కమిటీల ప్రమాణస్వీకారోత్సవాలు ఘనంగా చేయాలని, తేదీలను ప్రకటించారు.ఈ నెల 22న వేమగిరి, కడియం, మురమండ, కడియపులంక సొసైటీలు,23న హుకుంపేట, రాజవోలు సొసైటీలు, 24న కోలమూరు, కాతేరు, తొర్రేడు సొసైటీల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన చైర్మన్లు దండమూడి బాపినీయుడు, నున్న బాబూరావు, బొప్పన శ్రీను, వల్లూరి చెంచురాజు, వెలుగుబంటి రఘురామ్, వట్టికూటి జానకిరామయ్య, గట్టి నరసయ్య, అడ్డాల శ్రీను, కమిటీ సభ్యులను గోరంట్ల అభినందించారు.

ఓట్ చోర్.. గద్ది చోడ్

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరెడ్డి ఆధ్వర్యంలో ఓటచోర్-గద్దిచోడ్ కార్యక్రమం నిర్వహించారు. స్థానికంగా కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓట్ల దొంగ గద్దె దిగాలని నినాదాలు చేశారు. దేశంలో జరిగిన ఓట్ల దొంతనానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ అధినేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలు పోరాడుతున్నారని అందుకు వాస్తవాలు బహిర్గతం చేస్తున్నారనే వారిని అక్రమంగా అరెస్టు చేశారని టీకే అన్నారు.దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.



హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

సీతానగరం, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కూటమి ప్రభుత్వ కట్టుబడి ఉందని జనసేన నా సేన నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అన్నారు. సోమవారం మునికూడలి ఎంపీయూపీ పాఠశాల నూతన భవనాన్ని రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరితో కలసి ఆమె ప్రారంభించారు. బీజేపీ రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జి నీరుకొండ వీరన్న చౌదరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం వెంకట రమణ చౌదరి పలు అంశాలపై మాట్లాడారు. మునికూడలి ప్రభుత్వ పాఠశాలకు రూ.18లక్షలతో ప్రహరీ, నిలిచిపోయిన పనులు పూర్తిచేసి విద్యార్థులకు అందిం చిన బొల్లి సత్య నారాయణ, నీరుకొండ వీరన్న చౌదరిలను ప్రశంసించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, ఎంఈవో స్వామినాయక్, సీతానగరం సహకార సంఘం అధ్యక్షులు మట్ట వెంకటేశ్వరరావు, తెలుగుదేశం మండల అధ్యక్షులు గెడ్డం తిమ్మారావు, బీజేపీ మండలాధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి, వలవల రాజా, మునికూడలి సహకార సంఘం అధ్యక్షులు ఎస్.రామారావు తదితరులతో పాటు పాఠశాల సిబ్బంది, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిరంతర సాధన అవసరం

శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల డైరెక్టర్ విజయప్రకాష్

దివాన్‌చెరువు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): నిరంతరం సాధనతో ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని శ్రీప్రకాష్ విద్యా సంస్థల డైరెక్టర్ సిహెచ్.విజయప్రకాష్ అన్నారు. దివాన్‌చెరువులోని శ్రీప్రకాష్ విద్యా సంస్థల ప్రాంగణంలో నాలుగు రోజులుగా జరిగిన సిబిఎస్ఇ సౌత్ జోన్-1బాలుర హ్యాండ్ బాల్ పోటీలు సోమవారంతో ముగిసాయి. విజేతలకు సోమవారం జరిగిన సభలో బహుమతీ ప్రదానం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయప్రకాష్ మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. పోటీలకు వివిధ పాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారులు, కోచ్‌లు, మేనేజర్లు పోటీలు జరగడానికి బాగా సహకరించారని అన్నారు. కార్యక్రమంలో సిబిఎస్ఇ పరిశీలకులు కె.స్వామి, శ్రీప్రకాష్ ప్రిన్సిపాల్ విమల, మేనేజర్ ఎ.ఎస్.ఎన్. మూర్తి, సీనియర్ ప్రిన్సిపాల్ ఎం.వి.వి.ఎస్.మూర్తి, వైస్‌ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సిబిఎస్ఇ సౌత్‌జోన్ హ్యాండ్‌బాల్ పోటీలలో అండర్ 14 విభాగంలో చెన్నైలోని డాల్ఫిన్ ఎలైట్ స్కూల్ ప్రథమ, చెన్నై వెల్లమల విద్యాలయ వెస్ట్ ద్వితీయం, పాయకరావుపేటలోని శ్రీప్రకాష్ విద్యానికేతన్, నంద్యాలలలోని ఆర్‌జీఎం స్కూల్ తృతీయ బహుమతులను గెలుచుకున్నాయి. అండర్ 17 విభాగంలో ప్రథమ బహుమతిని చెన్నైలోని రాజాజీ విద్యాలయం, ద్వితీయ బహుమతిని చెన్నైలోని కవిభారతి స్కూల్ తృతీయ బహుమతిని తిరుపతిలోని శ్రీవిద్యానికేతన్, తాడేపల్లిగూడెంలోని విద్యాభవన్ జట్లు గెలుచుకున్నాయి. అండర్-19 విభాగంలో ప్రథమ బహుమతిని చెన్నైలోని ఎస్.ఆర్.వి.స్కూల్, ద్వితీయ బహుమతిని చెన్నైలోని కికాని విద్యామందిర్ సాధించగా తృతీయ బహుమతిని పాయకరావుపేటలోని శ్రీప్రకాష్ విద్యానికేతన్, చెన్నై వెల్లమల విద్యాలయ (విరగనూరు) సాధించాయి. వీరికి బహుమతులను శ్రీప్రకాష్ డైరెక్టర్ విజయప్రకాష్ అందజేసి అభినందించారు

సైగలతో ఆదిమానవులు భావాలు తెలిపేవారు : వీసీ

దివాన్‌చెరువు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : భాష లేనప్పుడు సైగలతోనే ఆదిమానవులు తమ భావాలను వ్యక్తపరచేవారని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. నన్నయ విశ్వవిద్యాలం లో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో సోమవారం సిగ్నల్ ప్రాసెసింగ్ ఇన్ రాడార్ కమ్యూనికేషన్ అంశంపై జరిగిన వర్క్‌షాప్‌లో ఆమె మాట్లాడారు. ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎన్ఐటి ఈసీఈ అసోసియేట్ ప్రొఫెసర్ పి.కిషోర్‌కుమార్ రిసోర్స్‌పర్సన్‌గా హాజరవగా, ఈసీఈ విభాగం కోర్స్ కోఆర్డినేటర్ బి.సుధాకిరణ్ కన్వీనర్‌గా వ్యవహరించారు. విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ పోటీలో బహుమతికి ఎంపికైన అభిరామ్

దివాన్‌చెరువు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా విజయవాడలో జరిగిన ఫొటోగ్రఫీ పోటీలో కొత్తతుంగపాడుకు చెందిన గొల్లపల్లి అభిరామ్ తీసి ప్రదర్శించిన ఫొటో బహుమతికి ఎంపికైంది. ఈవిషయాన్ని సోమవారం ఆయన తెలిపారు. డాక్టర్ ఎన్.భగవాన్‌దాస్, బండి రాజన్‌బాబుల జ్ఞాపకార్థం ఫొటోజెనిక్ ఆర్ట్స్ సర్కిల్, ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రఫీ అకాడమీ ఈ పోటీ నిర్వహించిందన్నారు. సబ్జెక్టు, కాంపోసిషన్ టెక్నికల్, లైటింగ్ అంశాల ప్రాతిపదికగా బహుమతులకు ఫొటోలను ఎంపిక చేశారన్నారు. తాను తీసిన ట్రైబల్ ట్రావిలింగ్ ఫొటో ప్రశంసలు అందుకుని బహుమతికి ఎంపికైనట్లు అభిరామ్ తెలిపారు.

పీజీఆర్ఎస్‌తో భరోసా


పీజీఆర్ఎస్‌లో అర్జీలు స్వీకరిస్తున్న అడిషనల్ కమిషనర్

- అర్జీలన్నీ పరిష్కారం కావాలి
- వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి
- అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) నగర ప్రజలకు భరోసా ఇస్తుందని నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ పీవీ రామలింగేశ్వర్ అన్నారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి 11 అర్జీలను ఆయన స్వీకరించారు. వీటిలో ఇంజనీరింగ్‌కు సంబంధించి 2, రెవెన్యూ 3, టౌన్ ప్లానింగ్‌కు 4, వార్డుసచివాలయం ఒకటి, అడ్మినిస్ట్రేషన్‌కు సబంధించి ఒక అర్జీ వచ్చాయని తెలిపారు. వచ్చిన అర్జీలన్నీ పరిష్కారం కావాలన్నారు. ప్రజలు ఎటువంటి భయం లేకుండా తమ సమస్యలను పీజీఆర్ఎస్‌లో తెలుపవచ్చని చెప్పారు. నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా పెద్దపెద్ద కాలువలు పొంగి పొర్లుతున్న తరుణంలో వాహనదారులు, పాదచారులు వాటిలో పడిపోకుండా రక్షణగా కాలువల వెంబడి సిమ్మెంట్ దిమ్మెలను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా హైటెక్ బస్టాండ్, బొగ్గుల దిబ్బ, ఆదెమ్మ దిబ్బ, ఆల్కాట్ గార్డెన్స్ ప్రాంతాల్లో రేడియం స్టిక్కర్లతో ఉన్న సిమ్మెంట్ దిమ్మెలను ఏర్పాటు చేయడం ద్వారా రాత్రి సమయాల్లో కూడా ప్రమాదాలు సంభవించకుండా నియంత్రించవచ్చన్నారు. అలాగే కాల్వలపై ఆక్రమణలు గుర్తిస్తే తక్షణమే తొలగించాలని ప్లానింగ్ సెక్రటరీలను ఆదేశించారు. నగరంలో తాగునీటి పైప్‌లైన్ లీకులు లేకుండా చూడడంతో పాటు క్లోరిన్ టెస్ట్‌లు నూరుశాతం నిర్వహించాలని ఎమినిటీ సెక్రటరీలకు సూచించారు. మ్యాన్‌హోల్స్‌కు మూతలు కచ్చితంగా ఉండాలని, లేనిచోట్ల హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.గోదావరి వరదలు పెరుగుతున్నందున ఆల్కాట్ గార్డెన్స్, తుమ్మలోవ అంబేద్కర్ భవన్, చందా సత్రంలలో పునరావాస కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలని, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ శైలజవల్లి, సిటీ ప్లానర్ జి.కోటయ్య, ఎంహెచ్‌వో డాక్టర్ వినూత్న పాల్గొన్నారు.

పునరావాసానికి తరలించేందుకు సిద్ధపడండి

ఆర్డీవో కృష్ణనాయక్.. మున్సిపల్ కల్యాణ మండపం పరిశీలన


ఆల్కట్ గార్డెన్స్ మున్సిపల్ కల్యాణ మండపాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): అధిక వర్షాల నేపథ్యంలో వరదలు సంభవించే అవకాశం ఉన్నందున రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలోని కేతావారి లంక, వెదుర్లంక, బ్రిడ్జిలంక తదితర ముంపు లంకల్లోని 198 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి రెవెన్యూ, ఇతర సహాయక సిబ్బంది సిద్ధంగా ఉండాలని, అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని రాజమహేంద్రవరం ఆర్డీవో ఆర్.కృష్ణనాయక్ అన్నారు. ఈమేరకు సోమవారం ఆయన రెవెన్యూ అధికారులతో కలసి సంబంధిత పునరావాస కేంద్రమైన ఆల్కట్ గార్డెన్స్ మున్సిపల్ కల్యాణ మండపాన్ని పరిశీలించారు. మెరుగైన వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలనతోపాటు, ముందస్తు ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో అర్బన్ తహశీల్దార్ పీహెచ్‌జీఆర్ పాపారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్లెక్సీల నిషేధం నిర్ణయాన్ని ఉపసంహరించాలి

అఖిల పక్ష సమావేశంలో నాయకులు

రాజమహేంద్రవరం సిటీ, ఆగొస్టు18(ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరంలో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయడానికి వీల్లేదని నగరపాలక సంస్థ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని అఖిల పక్షనేతలు డిమాండ్ చేశారు. దీనిపై స్థానిక కృష్ణసాయి కల్యాణ మండపంలో రాజమహేంద్రి వారసత్వ సంపద పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కన్వీనర్ దేశిరెడ్డి బలరామనాయుడు అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో చర్చించారు.కార్పొరేషన్ నిర్ణయాన్ని వ్యతిరేకించారు. అనంతరం కలెక్టర్ ప్రశాంతిని కలిసి వినతిపత్రం అందించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు జేటీ రామారావు, రాష్ట్ర బీసీ నాయకుడు కేకే సంజీవరావు, ఏపీ పేపరుమిల్లు రిటైర్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు ఎస్‌వీవీ రెడ్డి, ఎన్.అప్పారావు, చుండ్రు సత్యవీరభద్రరావు, బి.అప్పారావు, డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు.


రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

బిక్కవోలు, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలని వైద్య సిబ్బంది సూచించారు. రంగాపురం దళితవాడలో సోమవారం బిక్కవోలు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు జరిపి మందులు అందజేసారు. అనంతరం సిబ్బంది గ్రామంలో ఫీవర్ సర్వే జరపగా పది మందికి జ్వరాలు వున్నట్లు గుర్తించి రక్త నమూనాలు సేకరించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ సుకన్య, ఏఎన్ఎం హలీమా, ఆషా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న సుచిత్ర

గైట్ ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు ఉత్తమ అవార్డులు

రాజానగరం, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషించినందుకు గైట్ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పి.సుచిత్రకు జిల్లా ఉత్తమ ఎన్ఎస్ఎస్ వలంటీర్ అవార్డు లభించింది. ఇటీవల జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ పీజీ రాజశేఖర్, వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేసినట్లు గైట్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.డి.ధనరాజు తెలిపారు. మరో వలంటీర్ ఎ.సతీష్ ఓటు హక్కుపై అవగాహన, సాంస్కృతిక, జానపద నృత్యాల్లో పాల్గొన్నందుకు ప్రశంసా పత్రం అందుకున్నారన్నారు. ఈసందర్భంగా సుచిత్రతో పాటుగా సతీష్‌ను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షేక్ మీరా, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

సారా తయారీదారుల అరెస్ట్

గోకవరం, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో సారా తయారీకి పాల్పడుతున్న ముగ్గురిని సోమవారం అరెస్ట్ చేసినట్లు గోకవరం ఎస్ఐ పవన్‌కుమార్ తెలిపారు. అరెస్ట్ చేసిన ముగ్గురు నిందితులను రిమాండు నిమిత్తం రాజమహేంద్రవరం కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

రేపు ఎలక్ట్రికల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సదస్సు

కొవ్వూరు, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళంలో ఈ నెల 20న జరిగే ఎలక్ట్రికల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని యూనియన్ అధ్యక్షుడు రొంగల హరీష్‌కుమార్ అన్నారు. ఈ సదస్సులో ఎలక్ట్రికల్ వర్కర్లు, భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారంపై చర్చించనున్నట్లు చెప్పారు.

కడియం నర్సరీలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి



కడియం ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి):కడియం మండంలోని నర్సరీలను ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సందర్శించారు. సోమవారం జిల్లాకు వచ్చిన ఆయన తిరుగు ప్రయాణంలో బుర్రిలంక ఉమాపార్వతి నర్సరీని సందర్శించారు. అక్కడ కొన్ని రకాల అరుదైన మొక్కలను కేతిరెడ్డికి చూపించారు. ఈ ప్రాంతంలో మొక్కల పెంపక వివరాలను కొత్తపల్లి మూర్తి వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన కడియం నర్సరీలను సందర్శించడం ఆనందంగా ఉందని కేతిరెడ్డి అన్నారు.

సర్దార్ పాపన్నగౌడ్ సేవలు చిరస్మరణీయం

జయంతి కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడుపూడి సత్తిబాబు

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): సర్దార్ పార్వాయి పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయమని శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అన్నారు. పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ కార్యాలయంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాపన్న కుల,మతాలకు అతీతంగా సామాజిక హక్కుల కోసం పోరాటం చేశారని గుర్తుచేశారు. లాలాచెరువు సెంటర్‌లో ఇప్పటికే గౌతు లచ్చన విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, పాపన్నగౌడ్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. గౌతు లచ్చన్న జయంతిని ప్రభుత్వం అధికార కార్యక్రమంగా నిర్వహించేందుకు జీవో ఇచ్చినందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో శీలం గోవింద్, కొప్పిశెట్టి సుధీర్, చింతాకుల భాస్కర్‌రావు, రమేష్ పాల్గొన్నారు.

చవితి ఏర్పాట్లపై నిఘా



వినాయక చవితి దగ్గరకు వస్తోంది. చవితి పందిళ్ల హడావుడి మొదలైపోయింది. అయితే పందిళ్లు వేసి, వేడుకలు చేసుకోవడంలో భద్రతా అంశాలను తప్పని సరిగా పాటించాల్సిందేనని ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశించారు. లేదంటే ఆయా కమిటీల సభ్యులు చట్ట ప్రకారం చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వినాయక చవితి ఏర్పాట్లను ముందుగానే పరిశీలించి నిబంధనలు పాటించే విధంగా చూడాలని ఆయన ఆదేశించడంతో సీఐలు, ఎస్ఐలు రంగంలోకి దిగారు. వారి పీఎస్ పరిధిలో ఎక్కడెక్కడ చవితి ఏర్పాట్లు చేస్తున్నారనే విషయంలో నిఘా పెట్టి అక్కడికి వెళ్లి నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారు. మట్టి వినాయకుడు పర్యావరణ హితుడని హితబోధా చేస్తున్నారు.

- రాజమహేంద్రవరం, ఆంధ్రజ్యోతి.

స్త్రీ శక్తి పథకంపై వైసీపీ తీరు హేయం

అనపర్తి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని దీనిపై వైసీపీ అవాకులు చవాకులు మాట్లాడటం మానుకోవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం ఆయన సామర్లకోట నుంచి రావులపాలెం వెడుతున్న బస్సులో మహిళలతో కలిసి ప్రయాణించారు. బస్సులో ప్రయాణిస్తున్న మహిళల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఎమ్మె ల్యే మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం జిల్లా వరకే పరిమితమని ఎన్నికల ముందు చెప్పినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే వీలు కల్పించారన్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలు హర్షం వ్యక్తం చేస్తుంటే వైసీపీ నేతలు విషం కక్కే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే వెంట కూటమి మహిళా నేతలు జుత్తుగ సూర్యకుమారి, బేరా వేణమ్మ, గొల్లు హేమతులసి, గిరిడా గంగాభవాని తదితరులున్నారు.

బహిరంగ చర్చకు సిద్ధమా?

ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు పథకాలపై విషం చిమ్ముతున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష చేసేందుకు కూటమి నాయకులు సిద్ధంగా ఉన్నారని దీనికి వైసీపీ నేతలు సిద్ధమా అంటూ ఎమ్మెల్యే సవాల్ విసిరారు. సోమవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేస్తే, దాన్ని గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్ర బాబు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదన్నారు. సమావేశంలో కూటమి నాయకులు జుత్తుగ కృష్ణ, సత్తి దేవదానరెడ్డి, ఎస్ఆర్‌కె ప్రసాదరెడ్డి, జుత్తుగ సూర్యకుమారి, బేరా వేణమ్మ, గొల్లు హేమతులసి, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లమిల్లి

గాడాల సొసైటీని అభివృద్ధిపథంలో నడిపిస్తాం


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

కోరుకొండ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): గాడాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని సొసైటీ త్రీమెన్ కమిటీ నూతన చైర్మన్ పడాల మోహన్‌రావు పేర్కొన్నారు. గాడాల సొసైటీ త్రీమెన్ కమిటీ పాలకవర్గం నూతన కమిటీ చైర్మన్ పడాల మోహన్‌రావు, చైర్‌పర్సన్‌లుగా తిరుమల నాదుని వెంకటేశ్వరరావు, పడాల వీర వెంకట సత్యనారాయణలతో సోమవారం గాడాల సొసైటీ కార్యాలయం వద్ద బాధ్యతలు చేపట్టారు. సొసైటీ సీఈవో ఉండమట్ల ఏడుకొండలబాబు నూతన త్రీమెన్ కమిటీతో సొసైటీ మినిట్స్ పుస్తకంలో సంతకాలు చేయించారు. అనంతరం వీరిని జనసేన నాయకులు అడ్డాల శివ సూర్యచక్రవర్తి, అడ్డాల శ్రీను, బీజేపీ నాయకుడు ఏపీఆర్ చౌదరి, అడపా సుధీర్‌కుమార్, చేటపర్తి వెంకన్న, పలువురు రైతులు అభినందనలు తెలిపారు. అనంతరం రైతులనుద్దేశించి చైర్మన్ మోహన్‌రావు మాట్లాడారు. గత వైసీపీ పాలనలో గాడాల సొసైటీ నిర్వీర్యమైపోయిందన్నారు. సొసైటీకి నూతన భవన నిర్మాణం చేసి రైతులకు ఎరువులు, పురుగు మందులు ఏర్పాటయ్యేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో గాడాల, మధురపూడి, నిడిగట్ల గ్రామాలకు చెందిన సొసైటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ధర్నాకు హాజరైన బత్తుల

దివాన్‌చెరువు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా వెనుకబడిన వర్గాల జనాభా లెక్కలు చేపట్టాలని, చట్టసభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని తదితర డిమాండ్ల సాధనకు ఢిల్లీలో సోమవారం మహాధర్నా నిర్వహించామని రాష్ట్ర యాదవ సంక్షేమ సంస్థ డైరెక్టర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు ఫోన్ ద్వారా తెలిపారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరిగిందన్నారు. రాష్ట్రంలోని వివిధజిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తెలంగాణ కార్యవర్గ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారన్నారు.

గోవిందరెడ్డి మెమోరియల్ ట్రస్టు సేవలు అభినందనీయం

అనపర్తి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): అనపర్తిలోని తేతలి గోవిందరెడ్డి మెమోరియల్ ట్రస్టు సేవలు అభినందనీయమని కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కర్రి త్రినాథ రెడ్డి అన్నారు. సోమవారం టీజీఆర్ ఫంక్షన్ హాలులో ట్రస్టు వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం అనపర్తిలోని భవిత సెంటర్‌లో విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు సంస్థ తరపున పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త సబ్బెళ్ల సత్యనారాయణరెడ్డి, తాడి చంద్రశేఖరరెడ్డి, మల్లిడి ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


భవిత విద్యార్థులకు పురస్కారాలు అందజేస్తున్న ప్రముఖులు

ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన

రంగంపేట, ఆగస్టు 18 (ఆంధ్రజోతి): రంగంపేట మంచినీటి చెరువు వద్ద శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి, శ్రీబాల సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం సోమవారం తెల్లవారుజామున జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ ఉండవిల్లి జానకిరామ సుబ్బారావు, సుజాత ఆలయ అర్చకులు షైలవరపు నాగేంద్రకుమార్, శ్రీకన్య దంపతులు విఘ్నేశ్వర పూజ, వాస్తుపూజ తదితర పూజలు చేసి శంకుస్థాపన చేశారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి ప్రోత్సాహంతో నిధులు మంజూరు కాగా, గ్రామస్తులు, భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు ప్రారంభినట్లు అర్చకులు నాగేంద్రకుమార్ తెలిపారు. కొమరిపాలెం గ్రామానికి చెందిన ఆలయ శిల్పి కొల్లి వీరరాఘవ ఆలయాన్ని తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారని కార్యనిర్వాహణాధికారి ఎం.రాంబాబు రెడ్డి చెప్పారు. సుమారు 200 సంవత్సరాల చరిత్ర గల ఈ ఆలయ నిర్మాణానికి సహకారం అందజేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బలిరెడ్డి దుర్గారావు, గ్రామ పెద్దలు ఉండవిల్లి వీవీ మాణిక్యం తదితరులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారన్నారు.

దివాన్‌చెరువు సొసైటీ తిసభ్య పాలకవర్గం

దివాన్‌చెరువు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : దివాన్‌చెరువులోని శ్రీహరేరామ సేవా విశాల సహకార పరపతి సంఘానికి నూతనంగా నియమించబడ్డ త్రిసభ్య కమిటీ సోమవారం బాధ్యతలు స్వీకరించింది. కమిటీ చైర్మన్‌గా ముత్యం వెంకటేశ్వరరావు, పర్సన్లుగా సుంకర సూరిబాబు, మార్గాని శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

వరద..గోదారి
ధవళేశ్వరం బ్యారేజీ వద్ద వరద పోటు
8



ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
తూర్పుగోదావరి జిల్లా వార్తలు



వరుణ..కరుణ!

- జిల్లాలో రోజంతా చిరుజల్లులు
- మరో 48 గంటల పాటు హెచ్చరిక

రాజమహేంద్రవరం సిటీ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా వాతావరణం సోమవారం నిలకడగానే కనిపించింది. అధికారులు భయపడిన స్థాయిలో వానలు లేవు.దీంతో అధికార యంత్రాంగం ఊపిరిపీ ల్చుకున్నారు.ఆదివారం రాత్రి జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ అధికారుల హెచ్చరికల నేపథ్యంలో అధి కారులు భయపడ్డారు. ముందస్తు జాగ్రత్తచర్యల్లో భాగంగా పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించారు. కాని సోమవారం పరిస్థితి కాస్త నిలకడగానే ఉన్నప్పటికి మంగళ, బుధ వారాల్లో వర్షాలు భారీగా కురిసే అవ కాశాలు ఉండడంతో తగు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. జిల్లావ్యాప్తంగా 19 మండలాల్లో సోమవారం వర్షం కురిసింది.అత్యధికంగా కోరుకొండ మండలంలో 47.0 మి.మీ వర్షపాతం నమోదైంది.అత్యల్పంగా కొవ్వూరు మండలంలో 7.8 మి.మీ వర్షం కురిసింది. గోకవరంలో 33.0 మి.మీ, రాజానగరంలో 28.2 మి.మీ, రంగంపేటలో 28.0 మి.మీ, అనపర్తిలో 27.4 మి.మీ, ఉండ్రాజవరంలో 23.2 మి.మీ, బిక్కవోలులో 22.8 మి.మీ, రాజమహేంద్రవరం రూరల్‌లో 21.8 మి.మీ, కడియంలో 20.4 మి.మీ, పెరవలిలో 19.6 మి.మీ, రాజమహేంద్రవరంలో 18.8 మి.మీ, తాళ్ళపూడిలో 18.4 మి.మీ, చాగల్లులో 17.8 మి.మీ, నిడదవోలులో 17.4 మి.మీ, సీతానగరంలో 17.0 మి.మీ, దేవరపల్లిలో 16.4 మి.మీ , నల్లజర్లలో 15.6 మి.మీ, గోపాలపురంలో 15.2 మి.మీ వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా సగటున 21.9 శాతం వర్షం కురిసింది. గోదావరి వరదలు పెరగడంతో లంక గ్రామాల్లో ఉన్న మత్స్యకారులను రాజమహేంద్రవరంలో ఏర్పా టు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. గత మూడు రోజులుగా అడపాదడపా వర్షాలతో జనం బెంబేలెత్తుతున్నారు. గోదావరి వరద పెరిగి వర్షాల వల్ల నగరంలో మురుగునీరు పెరిగితే అవుట్‌ఫ్లో పరిస్థితిపై కూడా చర్చించారు. నగరంలో ముంపు నివారణకు చర్యలు చేపట్టాని ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఎక్కడా ఎటు వంటి ప్రమాదకర సంఘటనలు జరుగకుండా జిల్లా కలెక్టర్ ప్రశాంతి అప్రమత్తం చేశారు. మరొ క 48 గంటల వరకు జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షా లు కురుస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించిన నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా 19 మండలాల్లో క్షేత్రస్థాయి లో పరిస్థితిపై కలెక్టర్ ఆరా తీశారు.వర్షాలకు ఇబ్బందికర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్న ప్రాం తా ల్లో అధికారులు పర్య టించి తగు జాగ్రత్త చర్య లు చేపట్టాలని ఆదే శాలు జారీ చేశారు.



వర్షాల నేపథ్యంలో రెయిన్‌కోట్లతో కనిపించిన వాహనదారులు

భద్రాచలం వరకూ ఫ్రీ!

భద్రాచలం అంతరాష్ట్ర సర్వీసు ఎన్‌క్లేవ్ సర్వీసులుగా నడిపేందుకు ఆర్టీసీ సన్నద్ధం



రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి) : స్త్రీ శక్తి పథకాన్ని జిల్లాలో మరింత విస్తృతం చేయనున్నారు. కొన్ని అంతరాష్ట్ర సర్వీసులను ఎన్‌క్లేవ్ సర్వీసులుగా పరిగణించనున్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలం వరకూ ఫ్రీ సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం రాజమహేంద్రవరం డిపో నుంచి 9 బస్సులు, గోకవరం డిపో నుంచి 3 బస్సులు భద్రాచలం వరకూ నడుపుతున్నారు. వీటిని అంతరాష్ట్ర సర్వీసులుగా పరిగణిస్తూ స్త్రీ శక్తి ఉచిత ప్రయాణాన్ని అనుమతించడంలేదు. దీంతో టిక్కెట్ తీసుకుని ప్రయాణించాల్సి వస్తోంది. భద్రాచలం వరకూ నడుస్తున్న ఈ బస్సులను కేవలం మూడున్నర కిలోమీటర్ల దూరంలో ఉన్న తూర్పుగోదావరి జిల్లా ఎటపాక వరకూ కొనసాగిస్తే ఎన్‌క్లేవ్ సర్వీసులుగా పరిగణింపబడతాయి. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వ అధికారవర్గాలు భద్రాచలం రూటును ఎన్‌క్లేవ్ సర్వీసులుగా మార్చేందుకు నిర్ణయించినట్టు తెలిసింది. దీంతో జిల్లాకు చెందిన వారితో పాటు రాష్ట్రానికి చెందిన స్త్రీలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు ఎటపాక వరకూ ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు వీలుంటుంది.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో విడుదల చేసిన కొన్ని మార్గదర్శకాలను సడలించినట్టు తెలుస్తోంది. దీనికి సంబంధించి ప్రభుత్వం నుంచి జిల్లా ఆర్టీసీ అధికారులకు ఉత్తర్వులు అందితే మంగళవారం నుంచే ఈ సర్వీసుల్లోనూ ఉచిత ప్రయాణం అనుమతించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజా రవాణా అధికారి వైఎస్ఎన్ మూర్తి, సిబ్బందితో కలసి సోమవారం భద్రాచలం బస్సు రూటును స్వయంగా పరిశీలించారు.

నేడే పీ4 ప్రారంభం

తొలుత ఆరు జిల్లాల్లో ప్రారంభించనున్న సీఎం

రెండో విడతలో తూర్పు

కలెక్టరేట్(కాకినాడ), ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పీ4 బంగారు కుటుంబాల దత్తత స్వీకరణ కార్యక్రమం పథకం మంగళవారం విజయవాడలో సీఎం చంద్రబాబు ప్రారం భిస్తున్నారు. తొలుతగా ఆరు జిల్లాల్లో పథకాన్ని ప్రారంభిస్తున్నారు. దీనిలో ఉమ్మడి కృష్ణా జిల్లా, ఉమ్మడి గుంటూరు జిల్లాలు ఉన్నాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో తర్వాత ప్రారంభించ నున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పీ 4 బంగారు కుటుంబాల దత్తత స్వీకరణ లక్ష్యం 2 లక్షల 19 వేలు కాగా దాన్ని కాస్తా 2 లక్షల 11 వేలకు కుదిం చారు. దీనిలో ఇప్పటివరకు 1,64,249 బంగారు కుటుంబాల దత్తతు స్వీకరిం చారు.ఇంకా 46,751 కుటుంబాలను దత్తత స్వీకరించడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.బంగారు కుటుంబాల అవసరాలు ఏమిటో తెలుసుకోవడా నికి కుటుంబ అవసరాల (నీడ్ అసెస్మెంట్) సర్వే విజయవంతంగా నిర్వహించారు. మిగిలిన లక్ష్యాన్ని చేరుకోవడానికి అధికారులు మార్గదర్శులుతో సంప్రదిం పులు చేస్తున్నారు. రెండో విడతలో ఇక్కడ పథకాన్ని ప్రారంభించే అవ కాశం ఉన్నట్టు అధికారిక సమాచారం.



మేం..డ్రాప్!

వ్యాపారుల్లో నిరాశ!

నూతన బార్ పాలసీపై వ్యాపారుల అనాసక్తి

బ్రాందీ షాపులు, బార్లు ఏవైనా సరే సిండి కేట్లుగానే రంగంలోకి దిగుతారు. అదీ మద్యం వ్యాపారంలో ఏళ్ల తరబడి ఉన్న వాళ్లే ఎక్కువగా ఉంటారు. కొత్తవాళ్ల రావడం, నిలదొక్కుకోవడం అరుదు. ఇప్పుడు కొత్త బార్ పాలసీపై ప్రస్తుత బార్ వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేలం విధానంతో ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం సమకూరుతుంది. అందువల్ల వైసీపీ హయాంలో ఆ విధానాన్ని అమలుచేశారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో లాటరీ విధానాన్ని అమలుచేస్తోంది. జనాభా ప్రాతిపాదికన ఫీజు ఫిక్స్ చేసి లాటరీ వేస్తున్నారు. అయితే ఒక్కో బార్‌కి కనీసం 4 దరఖాస్తులు వస్తేగానీ లాటరీ వేయరు. ఒక్కో దరఖాస్తుకు నాన్ రిఫండబుల్ ఫీజు రూ.5 లక్షలు, ప్రాసెసింగ్ ఫీజు రూ.10 వేలు మొత్తం రూ.5.10 లక్షలు చెల్లించాలి. అంటే నలుగురు కూటమిగా ఏర్పడి ఒక బార్‌కి నాలుగు దరఖాస్తులు సమర్పిస్తే.. ఆ దరఖాస్తు వెల రూ.20.40 లక్షలు అవుతుంది.బార్ ఏడాది లైసెన్సు ఫీజు కలుపుకుంటే.. మొత్తం రూ.కోటి పైనే అవుతుంది. నిర్వహణ ఖర్చులు, వడ్డీలు వంటివి కలుపుకుంటే బార్‌లో రోజుకు అమ్మకాలు కనీసం రూ.75వేలకు పైగా ఉంటేనే గిట్టుబాటవుతుందని లెక్కలు వేస్తున్నారు. ఇప్పుడు మద్యం షాపుల్లో అన్ని బ్రాండ్‌ల మద్యం దొరుకుతోంది. దాంతో బార్‌లలో అదనపు ధరలతో అమ్మితే ఎంతమేర విక్రయాలు సాగుతాయన్నది మరో ప్రశ్న.పర్మిట్ రూమ్‌లకు పర్మిషన్ ఇస్తున్నందున వాటి ప్రభావం కూడా బార్‌లపై పడే అవకాశం ఉంది.ఒక బార్‌కి 4 దరఖాస్తులు, ఇష్యూ ప్రైస్‌పై 15 శాతం అదనంగా అదనపు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ (ఏఆర్‌ఈటీ) వసూలు అంశాల పైనా వ్యాపారుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఇవన్నీ బేరీజు వేసుకుంటే వ్యాపారం చేయడం కష్టమేనన్నది వ్యాపారుల అభిప్రాయం. ప్రభుత్వం పాలసీలో అనుకూల మార్పులు తీసురావాలని డిమాండు వినిపిస్తోంది.

(రాజమహేంద్రవరం-ఆంధ్రజ్యోతి)
సుదీర్ఘ కసరత్తు తర్వాత ఎక్సైజ్ శాఖ ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. గతంలో ఉన్న విధానాల్లో మార్పులను చేస్తూ కొత్త పాలసీని తెచ్చారు. దీంతో సెప్టెంబరు 1 నుంచి కొత్త బార్‌లు అందుబాటులోకి రానున్నాయి. మద్యం విక్రయ వేళలను పొడిగించారు. మూడేళ్ల పాటు ఈ పాలసీ అమలులో ఉంటుంది. బార్లను లాటరీ విధానంలో కేటాయిస్తారు. గతంలో వేలం విధానంలో కేటాయించారు. గీత కులాల వారికి తర్వాత నోటిఫికేషన్ జారీ చేస్తారు. ఒక్కో బార్‌కి కనీసం 4 దరఖాస్తులు వస్తేనే లాటరీ తీస్తారు. ఒక దరఖాస్తు రుసుం రూ.5 లక్షలు నాన్ రిఫండబుల్, అదనంగా మరో రూ.10 వేలు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలి. అయితే ప్రస్తుత బార్ వ్యాపారులు మాత్రం కొత్త బార్ పాలసీపై బేర్ మంటున్నారు.ఒక్కో బార్‌కి కనీసం రూ.కోటి వరకూ ఖర్చు అవుతుందని..అంత సొమ్ము వెనక్కు వచ్చే దారి లేదని ప్రస్తుత మద్యం వ్యాపారులు చెబుతున్నారు. ఎన్నో ఏళ్ల నుంచీ బార్ వ్యాపారంలో ఉన్న వాళ్లు సైతం తాము ఈసారికి డ్రాప్ అంటున్నారు. 2019కి ముందు టీడీపీ హయాంలో ఉన్న పాలసీని తీసుకొస్తే ఓకే అంటున్నారు. దీంతో జిల్లాలో బార్‌ల దరఖాస్తులపై ఆందోళన నడుస్తోంది. జిల్లా ఎక్సైజ్ అధికారులు మాత్రం బార్ పాలసీ ప్రక్రియలో తలమునకలై గీత గీసుకొని విధులు నిర్వహించేస్తున్నారు.

జిల్లాకు 25 బార్‌లు..

మద్యం షాపుల తరహాలోనే బార్‌లకు లైసెన్స్‌లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జీవో కూడా జారీ చేసింది. జగన్ హయాంలో వేలం విధానంలో రెండేళ్ల పరిమితికి లైసెన్స్‌లు జారీ చేశారు. ఆగస్టు 31తో బార్‌ల రెండేళ్ల లైసెన్సు గడువు ముగుస్తోంది. మొత్తం బార్‌లకు లాటరీ నిర్వహించాలని ఎక్సైజ్ శాఖ ప్రతిపాదించింది. దీనికే కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో తూర్పు గోదావరిలో జనరల్ కేటగిరీలో 22, గీత కార్మికులకు 3 కలిపి 25 బార్లు రానున్నాయి.రాజ మహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ 18, కొవ్వూరు మునిసిపాలిటీ 1, నిడదవోలుముని సిపాలిటీ 2, కడియపులంక టూరిజం సెంటర్ 1, గీత కార్మికులకు రాజమండ్రి కార్పొరేషన్, కొవ్వూరు, నిడదవోలులో ఒక్కోటి చొప్పున కేటా యించారు.జనాభా ఆధారంగా లైసెన్సు ఫీజు ఖరారు చేశారు. 50 వేల వరకూ జనాభా ఉన్న ప్రాంతాల్లో రూ.35 లక్షలు,ఆపై 5 లక్షల వరకూ రూ.55 లక్షలు, ఆపైన రూ.75 లక్షలుగా ఖరారు చేశారు. గీత కార్మికులకు కేటాయించే బార్‌లకు వాటిలో సగం మాత్రమే వసూలు చేస్తారు. కొత్తగా వచ్చే బార్లలో రూ.99 మద్యం దొరకదు. బార్‌లకు దరఖాస్తులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లలో కూడా స్వీకరిస్తారు.ఈ నెల 29 చివరి తేదీగా నిర్ణయించారు. విమానాశ్రయాల్లో కూడా బార్ లను ఏర్పాటు చేసుకొనే అవకాశం కల్పించారు. బార్‌లకు ప్రస్తుతం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకూ అనుమతి ఉంది. అయితే కొత్త పాలసీలో ఉదయం 10 గంటల నుంచి అర్ధరాత్రి 12 వరకూ తెరిచి ఉంచొచ్చు.

జోష్ ఉంటుందా?

2022లో బార్ లైసెన్సు ఫీజు ఏకంగా రూ.కోటికిపైగా ఉన్నా పర్మిట్ రూంలు లేక పోవడంతో బార్‌ల దందా నడిచింది. ప్రైవేటు మద్యం షాపులకు నిర్వహించిన ప్రక్రి య లో ఆఫ్‌లైన్‌లో 2970, ఆన్‌లైన్‌లో 1414.. మొత్తం 125 షాపులకు 4384 దరఖాస్తులు అం దాయి.

- బార్ వ్యాపారులు బేర్
- దరఖాస్తులకు వెనుకంజ
- పర్మిట్ రూమ్‌లతో ఆందోళన
- తూర్పున 25 బార్‌లు
- లాటరీ విధానంలో కేటాయింపు
- 29 వరకు దరఖాస్తు గడువు
- సెప్టెంబరు 1 నుంచి కొత్త బార్లు

గోపాలపురంలో ఓ షాపునకు ఏకంగా 68 దరఖాస్తులు వచ్చాయి.ఇప్పుడు బార్ దరఖాస్తుల విషయానికొస్తే ఆ జోరు కనబడక పోవచ్చు. ప్రస్తుత వ్యాపారస్తులు ఈ పాలసీని తిరస్కరిస్తుండగా బ్లాక్ మనీని వైట్‌గా మార్చుకొనే అక్రమార్కులకు వరంగా కనిపిస్తోంది.బ్లాక్ మనీ పోగుబడిన వాళ్ల రం గంలోకి దిగి బార్ల దరఖాస్తులు సమర్పించి.. వ్యాపారాల్లోకి వస్తే పెద్ద మొత్తంలో అక్రమ సొమ్ము సక్రమ ఖాతాల్లో చేరే అవకాశం ఉంది. దీనిపై కూడా ఇన్‌కంట్యాక్స్ దృష్టి సారించాల్సి ఉంది.



3211 దివ్యాంగ పింఛన్లు రద్దు

- జిల్లాలో దివ్యాంగులు 32 వేలు
- 18 వేల మందికి రీవెరిఫికేషన్

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)
దివ్యాంగులు పథకాలు కట్ అవుతున్నాయి. సదరం సర్టిఫికెట్ల రీ వెరిఫికేషన్‌తో అర్హులు.. అనర్హుల లెక్క తీస్తున్నారు.గతంలో అనర్హులు దివ్యాంగ పింఛన్లు పొందుతున్నారనే ఆరోపణలు రావడంతో ప్రభుత్వ సదరం రీ అసెస్‌మెంట్ చేస్తున్న సంగతి తెలిసిందే. జిల్లాలో సుమారు 32 వేల మంది దివ్యాంగులు ఉన్నారు. అందులో ఇప్పటి వరకూ 18 వేల మందిని సదరం రీ అసెస్‌మెంట్ చేసింది.వీరిలో 3211 మంది అనర్హులని తేలడంతో పింఛన్లు రద్దు అయ్యాయి.ఇంకా 14 వేల మంది వరకూ రీఅసెస్‌మెంట్ చేయవలసి ఉంది. గత ప్రభుత్వం ఇష్టానుసారం అనర్హులకు పింఛన్లు ఇవ్వడంతో ఈరోజు ఇబ్బంది ఏర్పడింది. కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి పింఛన్ ఇచ్చే దిశగా నడుస్తోంది. ప్రస్తుతం అనర్హులైన వారి బస్సు పాస్‌లు రద్దవుతాయి.దీంతో చాలా మంది బస్సు పాస్ లు కోల్పోయారు. గతంలో ఎలా ఇచ్చారో కానీ..మార్చి నెల నుంచి చాలా మంది దివ్యాంగులకు బస్సు పాస్‌లు ఇవ్వడం లేదు. కడియం మండలానికి చెందిన ఓ దివ్యాంగుడికి 75శాతం పైగా అంధత్వ సమస్య ఉంది. అతని గతంలో ప్రభుత్వ పింఛన్‌తో పాటు రాయితీతో కూడిన బస్సు పాస్ ఇచ్చారు. గత మార్చి నెల నుంచి పాస్ ఇవ్వడంలేదు. ఎందుకంటే నిబంధనలు మారాయని.. 100 శాతం అంధత్వం ఉంటేనే బాధితుడికి ఉచిత ప్రయాణంతో పాటు అతని సహాయకుడికి 50 శాతం రాయితీ ఇస్తూ పాస్ జారీ చేస్తున్నట్టు అధికారులు చెప్పారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న తంటికొండ ఆలయ కమిటీ సభ్యులు

పీజీఆర్ఎస్‌లో 100 అర్జీలు స్వీకరణ

రాజమహేంద్రవరం రూరల్/గోకవరం, 18 (ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యల పరిష్కారంలో అధికారులు మరింత జవాబుదారీతనంతో వ్యవహరించాలని కలెక్టర్ పి.ప్రశాంతి సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కారవేదికలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ స్వీకరించి మాట్లాడారు. పౌరసేవల విషయంలో ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనుందని అందుకు అనుగుణంగా నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించాలన్నారు.పీజీఆర్ఎస్‌లో వంద అర్జీలు స్వీకరించారు. గోకవరం మండలం తంటికొండ గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు కలెక్టర్ ప్రశాంతికి వినతిపత్రం అందజేశారు. దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి అచ్చన్నదొర ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు బొట్టా రామకృష్ణ, చింతల నాగు, చప్పిడి వెంకటరాజు,అధికారులు సోమవారం రాజమహేంద్ర వరంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.




కామరాజుపేటలో రైతుల పడిగాపులు

యూరియా.. ఏదయా!

- రైతులకు అందని యూరియా
- జిల్లా వ్యాప్తంగా కొరత
- లబోదిబోమంటున్న రైతాంగం

గోకవరం/సీతానగరం, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రైతాంగాన్ని యూరియా కొరత వేధిస్తోంది.. నేటికీ సక్రమంగా సరఫరా కాకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. కొవ్వూరు, గోకవరం, సీతానగరం,తాళ్లపూడి తదితర మండలాల్లో యూరియా కొరత అధికంగా ఉంది. మరో వైపు అధికారులు చూస్తే ఎక్కడా కొరతలేదని చెబుతున్నారు. రైతాంగం మాత్రం యూరియా కోసం సొసైటీల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. అయినా లాభం ఉండడం లేదు. అసలే పంట కాలం. రైతులకు ఎరువులు అందక బయట ప్రాంతాలకు పరుగులు పెడుతున్నారు. గోకవరం మండలం కామరాజుపేటలోని శ్రీవేణుగోపాల వ్యవసాయ పరపతి సంఘం (సొసైటీ) వద్ద యూరియాకు రైతులు పడిగాపులు కాస్తున్నారు. రెండు, మూడు రోజులు కాళ్లరిగేలా తిరిగినా ఒక బస్తా కూడా లభించడంలేదని రైతులు వాపోతున్నారు. సీతానగరం మండలం చినకొండేపూడి, సీతానగరం సహకార సంఘాలకు కేవలం ఒక లారీ లోడ్ మాత్రమే రావడంతో రెండు సంఘాలు చెరిసగం పంచుకున్నాయి. సోమవారం ఒక బస్తా చొప్పున యూరియాకు రైతులు సొసైటీ వద్ద క్యూ కట్టారు. గంటల తరబడి లైన్‌లో నిలబడిన కొంత మంది రైతులకు ఒక బస్తా యూరియా లభించగా, మరి కొంత మందికి ఆ భాగ్యం కూడా కలగక నిరాశతో వెనుదిరిగారు. పదులు సంఖ్యలో అవసరమైన యూరియా బస్తాలు ఒకటో రెండో ఇచ్చి సరి పెట్టుకోమంటే ఎలా గంటూ రైతాంగం ప్రశ్నిస్తున్నారు ఒకవైపు అన్నదాతలకు ఎక్కడా ఎరువుల కొరత ఉండకూడదని ప్రభుత్వం పదేపదే అధికారులకు సూచిస్తున్నప్పటికీ ఫలితం ఉండడంలేదు.10 ఎకరాలు సాగు చేసే రైతుకు ఒక బస్తా ఇస్తుండడంతో ఏం చేయాలో తోచక ఆందోళన వ్యక్తం చెందుతున్నారు.అధికారులు స్పందించి యూరి యా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

యూరియా దొరకడం లేదు



యూరియా అందక ఇబ్బందులకు గురవుతున్నాం. ప్రస్తుతం పంటకు యూరియా వేయడం చాలా అవసరం.నేను 4 ఎకరాలు వ్యవసాయం చేస్తుంటే.. ఒక్క బస్తానే ఇస్తున్నారు. ఇలాగైతే వ్యవసాయం కష్టమవుతుంది.
- సీహెచ్.మోహన్,రైతు, సీతానగరం

ఒక బస్తా ఇస్తుంటే ఎలా?



నేను 10 ఎకరాలు వ్యవసాయం చేస్తున్నా. అవసరానికి సరిపడా యూరియా దొరకడం లేదు. నాకు కనీసం 10 బస్తాలు అవసరం కాని ఒక్క బస్తామాత్రమే ఇస్తున్నారు. ఏమీ చేసుకోవాలో తెలియడం లేదు.
- కాండ్రు నవీన్, రైతు, కొండేపూడి

ఫీవర్..ఫియర్!



జీజీహెచ్‌లో ఓపీ వద్ద క్యూ

- జ్వరాలతో వణుకుతున్న జిల్లా
- పెద్దఎత్తున 'పట్టు-విడుపు' కేసులు
- ప్రైవేట్ ఆసుపత్రులకు బారులు
- ప్రభుత్వాసుపత్రులకు బాధితులు
- మలేరియా కేసులు నమోదు
- టైఫాయిడ్, డెంగీ జ్వరాలు

రాజమహేంద్రవరం అర్బన్, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లాను జ్వరాలు వణికిస్తున్నాయి. రాజమహేంద్రవరం జీజీహెచ్‌లో జనరల్ మెడిసిన్ విభాగానికి ప్రతి రోజూ సుమారు 100 నుంచి 130 మంది వరకూ వైద్యానికి వస్తుంటారు. వీరిలో కనీసం 30 శాతం మంది జ్వర పీడితులు ఉంటున్నారు. ఆకస్మికంగా కురుస్తున్న వర్షాలు, ఎండల తీవ్రత కారణంగా చోటుచేసుకున్న విభిన్న వాతావరణ మార్పులతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్న వారి సంఖ్య అధికంగానే ఉంది.

వైరల్, టైఫాయిడ్ కేసులు

వైరల్, టైఫాయిడ్ వంటి కేసులతో పాటు మలేరియా కేసులు నమోదవుతున్నాయి. వీటిని వైద్యపరిభాషలో క్లినికల్ మలేరియా (పట్టు విడుపు) జ్వరాలుగా వైద్యులు చెబుతున్నారు. ఒకసారి జ్వరం రావడం, తగ్గడం, మళ్లీ జ్వరం రావడం తగ్గడం వంటి లక్షణాలతో పాటు మూడు రోజుల పాటు మాత్రలు మింగినా జ్వరం తగ్గకపోవడాన్ని పట్టు విడుపు జ్వరాలుగా వైద్యులు పేర్కొంటున్నారు.ఈ తరహా కేసులు రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు పెద్ద సంఖ్యలోనే వస్తున్నాయి. ప్రస్తుత వర్షాల సీజన్‌లో కామన్‌గా వైరల్ ఫీవర్లు వస్తుంటాయి. కానీ ప్రస్తుతం టైఫాయిడ్, డెంగీ జ్వరాలు, మలేరియా కేసులు ప్రబలడం ఆందోళన కల్గిస్తోంది. తాగేనీరు, ఆహారం కలుషితం కావడం వల్లే టైఫాయిడ్ కేసులు పెరగడానికి కారణమని వైద్యులు చెబుతున్నారు. వర్షాల కారణంగా ఎక్కడికక్కడ నీరు నిలిచిపోవడం, దోమల లార్వా అభివృద్ధి చెందడం జ్వరాల తీవ్రతకు మరో కారణంగా చెబుతున్నారు.

వాతావరణ మార్పులతోనే జ్వరాలు



వాతావరణ మార్పులు జ్వరాలు ప్రబలడానికి ప్రధాన కారణం. విభిన్న వాతావరణం జ్వరాల తీవ్రత పెంచుతోంది. గోకవరం మండలంలోని పలు గ్రామాలు, కడియం నర్సరీలున్న ప్రాంతాల నుంచి ఇటీవల పట్టు విడుపు జ్వరాలు ఎక్కువగా వస్తున్నాయి. వీటిని వైద్య పరిభాషలో క్లినికల్ మలేరియా జ్వరాలుగా పిలుస్తుంటారు. లక్షణాలను బట్టి క్లినికల్ మలేరియానా కాదా అనేది తెలిసిపోతుంది. రాజమహేంద్రవరం జీజీహెచ్ జనరల్ మెడిసిన్ విభాగానికి వచ్చే వారిలో చాలా మంది జ్వరాలతోనే వస్తున్నారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగడం మంచిది.
- డాక్టర్ సత్యనారాయణ, జీజీహెచ్ జనరల్ మెడిసిన్ హెచ్‌వోడీ

జీజీహెచ్‌కు జ్వరపీడితుల క్యూ

ప్రతిరోజూ రాజమహేంద్రవరం జీజీహెచ్‌కు జ్వరపీడితులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. అర్బన్ హెల్త్ సెంటర్లలోనూ కేసులు నమోదవుతున్నాయి. ఆర్ఎంపీలు, పీఎంపీలకు ఖాళీ ఉండడంలేదు. డబ్బున్న చాలా మంది ప్రైవేట్ ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. ప్రధానంగా డెంగీ, టైఫాయిడ్ వంటి జ్వరాల బాధితులు ప్రైవేట్ ఆసుత్రులను ఆశ్రయిస్తున్నారు. రాజమహేంద్రవరంతో పాటు గోకవరం, కడియం, రాజానగరం, సీతానగరం, కోరుకొండ, కొవ్వూరు, తాళ్లపూడి వంటి ప్రాంతాల నుంచి జ్వరాలతో జీజీహెచ్‌కు వస్తున్నారు.మలేరియా కేసులు ఎక్కువగా గోకవరం, కడియం మండలంలో నర్సరీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల నుంచి వస్తున్నాయి. వీటిలోనూ 15-16 ఏళ్ల నుంచి 26-29 ఏళ్ల వయసు వారిలో ఎక్కువగా ఈ క్లినికల్ మలేరియా కేసులు రావడంపై వైద్యవర్గాల్లో ఆందోళన నెలకొంది. కొంతమందికి మందులు రాసి పంపిస్తున్నారు. తీవ్రత ఎక్కువగా ఉంటే ఇన్‌పేషెంట్లుగా చేర్చుకుని వైద్యం అందిస్తున్నారు. ఐసీయూలోనూ ఒకట్రెండు కేసులున్నాయి.

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

శ్రీరామకాలనీలో పారిశుధ్య పనులు



శ్రీరామ కాలనీ వాసులతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కొవ్వూరు, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీరామకాలనీలో మునిసిపల్ సిబ్బంది సోమవారం పారిశుధ్య పనులు చేపట్టారు.ఈ నెల 17న 'ఎక్కడ చూసినా మురుగే' శీర్షికన ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ యంత్రాంగం స్పందించింది.సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి శ్రీరామకాలనీలో పర్యటించారు. వర్షాలకు రోడ్లపైకి చేరిన మురుగు ను తొలగించాలని, డ్రైనేజీలను శుభ్రం చేయాలని, అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లాలని సిబ్బందిని ఆదేశించారు. కాలనీ 3వ వీధి వర్షానికి మునిగిపోతుందని డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని ఈ సందర్భంగా కాలనీవాసులు డిమాండ్ చేశారు.దీనిపై ఆమె మాట్లాడుతూ నిధుల కొరత కారణంగా రోడ్డు నిర్మాణం ఆలస్యమైందని,నిధులు మంజూరు కా గానే నిర్మాణం చేపడతామన్నారు. అలాగే పట్టణంలోని స్లమ్ ఏరియాలు, లోతట్టు ప్రాంతాలలో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.కార్యక్రమంలో శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

బాధ్యతగా సేవలందించాలి

నూలు వెంకటరత్నం సత్రం ట్రస్టు బోర్డు నూతన పాలక వర్గ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ప్రజల మన్ననలు పొందేలా బాధ్యతగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. నూలు వెంకటరత్నం సత్రం ట్రస్టు బోర్డు నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం సోమవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా నాళం శ్రీనివాసరావు, డైరెక్టర్లుగా బాలదారి ఉమాపతి, తురగ విజయభాస్కర్, కె.నాగమణి, తమ్మిరిశి అంజిబాబు, ముప్పన శౌర్య, దేవిల సత్యవాణి, మాదిరెడ్డి కృష్ణవేణి, కొల్లి సుజాతలతో దేవదాయశాఖ ఈవో బాలకృష్ణ ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ముప్పిడి మాట్లాడుతూ ఎటువంటి అవినీతికి తావు లేకుండా సత్రం ఆస్తులను పరిరక్షించాలన్నారు. ప్రభుత్వానికి, నాయకులకి ఎటువంటి చెడ్డపేరుగాని, మచ్చ లేకుండా సేవ చేయాలన్నారు. కొవిడ్ కారణంగా రద్దు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సంస్కృత పాఠశాల పేద విద్యార్థులకు నూతన పాలకవర్గం పునరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యుడు కంటమణి రామకృష్ణారావు, దాయన రామకృష్ణ, సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్, పిల్లలమర్రి మురళీకృష్ణ, పాలింపాటి చిన్నబాబు, జొన్నలగడ్డ శ్రీనివాస్, మద్దిపాటి సత్యనారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సెప్టెంబరు 14న ఐఎఫ్‌టీయూ జిల్లా సభ



సమావేశంలో మాట్లాడుతున్న ఈమని గ్రీష్మకుమార్

నిడదవోలు, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబరు 14న నిడదవోలులో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్మికుల సమావేశం నిర్వహిస్తున్నామని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఈమని గ్రీష్మకుమార్ అన్నారు. సోమవారం తిమ్మరాజుపాలెంలో నిర్వహించిన ఐఎఫ్‌టీయూ అనుబంధ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నాలుగేళ్లుగా సంక్షేమ బోర్డు నిర్వీర్యం చేశారని, భవన నిర్మాణ కార్మికులకు అందవలసిన ఆర్థిక పరిహారాలు అందలేదన్నారు. భవిష్యత్తు కార్యాచరణపై వచ్చే నెల 14న నిర్వహించే సమావేశంలో చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో మల్లిడి రామిరెడ్డి, కొమ్మోజు శేఖర్,గాలి గనిరాజు, ఎల్.గణపతి, రావి వరహాల స్వామి, పాటంశెట్టి రాజేష్ పాల్గొన్నారు.

కొవ్వూరు అర్బన్ బ్యాంకు చైర్మన్‌కు సత్కారం



శివరామకృష్ణను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకును ప్రగతి పథంలోకి తీసుకొస్తూ కమర్షియల్ బ్యాంకులతో సమానంగా ప్రజలకు సేవలందించడం అభినందనీయమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఇటీవల విశిష్ట సేవా పురస్కారం అందుకున్న కొవ్వూరు అర్బన్ బ్యాంకు చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణను సోమవారం స్థానిక టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఎమ్మెల్యే సత్కరించారు. ఈ సందర్భంగా ముప్పిడి మాట్లాడుతూ శివరామకృష్ణ 44 ఏళ్లుగా అర్బన్ బ్యాంకులో సేవలందిస్తూ విశిష్ట పురస్కారం అందుకున్నారన్నారు. 8 సార్లు సహకార సంఘంలోను, 5వ సారి అర్బన్ బ్యాంకు చైర్మన్‌గాను పదవులు చేపట్టారన్నారు. డిపాజిట్లు సేకరించడంతో పాటు రుణాలు అందించి సకాలంలో రికవరీలు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కంటమణి రామకృష్ణారావు,ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, బ్యాంకు డైరెక్టర్లు దాయన రామకృష్ణ, పాలింపాటి చిన్నబాబు, కుప్పాల ప్రసాద్, కాగిత రఘు, మద్దిపట్ల మురళీ, మురుకొండ శ్రీను, అర్జిల్లి రామకృష్ణ, కంటమణి కిషోర్, కేవీకే రంగరావు, రామకృష్ణ, హరాస్సేన్, సతీష్ పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ గెలల లారీలతో ప్రమాదాలు

కొత్తగూడెంలో నిలిపివేత.. ఫ్యాక్టరీ ప్రతినిధుల హామీతో వదిలిన వైనం



కొత్తగూడెంలో నిలిచిపోయిన వాహనాలు

నల్లజర్ల, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అయ్యవరం శివారులో ఏర్పాటు చేసిన త్రీఎఫ్ ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీకి నిత్యం వేల సంఖ్యలో గెలల లోడుతో వివిధ గ్రామాల నుంచి కొత్తగూడెం, అయ్యవరం మీదుగా రాకపోకలు సాగుతున్నాయి. అయితే పరిమితికి మించిన లోడుతో డ్రైవర్లు లారీలను వేగంగా నడపుతుండడం, నూతనంగా వేసిన రోడ్డు మార్జిన్ తక్కువగా ఉండడంతో తప్పించుకునే మార్గం లేక అనేక మంది ద్విచక్ర వాహనదారులు మార్జిన్‌లో పడిపోతున్నారు. వేగంగా వెళ్లవద్దని చెప్పినా డ్రైవర్లు పట్టించుకోకపోవడంతో సోమవారం కొత్తగూడెం గ్రామస్థులు లారీలను అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న కంపెనీ ప్రతినిధులు వచ్చి వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వాహన రాకపోకలను కొనసాగించారు.

చోరీ కేసులో నిందితుడికి రెండేళ్ల జైలు

తాళ్లపూడి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): దొంగతనం కేసులో నిందితుడికి రెండు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ కొవ్వూరు రెండో అదనపు జ్యుడీషియల్ కోర్టు ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కె.నాగలక్ష్మి తీర్పునిచ్చారని ఎస్‌ఐ కె.రామకృష్ణ సోమవారం తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో మండలంలోని పెద్దేవం గ్రామానికి చెందిన జి.శిరీష తన ఇంటిలో దొంగతనం జరిగిందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. దీనిపై దర్యాప్తు జరిపి గోపాలపురం మండలంలోని భీమోలు గ్రామానికి చెందిన చుక్కపల్లి బాబి అలియాస్ ప్రవీణ్‌కుమార్‌ను అరెస్టు చేసి 5 కాసుల బంగారం రికవరీ చేశామన్నారు. ఈ కేసుపై విచారణ అనంతరం జడ్జి సోమవారం తీర్పును వెలువరించి నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష విధించారని తెలిపారు. కేసులు త్వరగా ముగిసేందుకు ఇటీవల చట్టంలో తీసుకువచ్చిన మార్పులు ఉపకరించాయని ఎస్‌ఐ తెలిపారు.

వరిలో ఆరుతడి వ్యవసాయంపై శిక్షణ



గొట్టాలను అందజేస్తున్న దృశ్యం

పెరవలి/చాగల్లు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): పెరవలి మండలం ముత్యాలవారిపాలెం, తీపర్రు, ముక్కామల, చాగల్లు మండలం మల్లవరం గ్రామాల్లో రైతులకు వరి పంటలో ఆరు తడి వ్యవసాయంపై క్షేత్ర స్థాయి శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ తాతారావు మాట్లాడుతూ వరిలో ఆరుతడి విధానం ద్వారా నీటి యాజమాన్యం సులభమవుతుందన్నారు. పురుగులు, తెగుళ్ల నియంత్రణతో పాటు వాతావరణానికి హానికరమైన మీథేన్ వాయువు ప్రభావాన్ని తగ్గించవచ్చునన్నారు. ఈ సందర్భంగా జీవామృతం తయారీ విధానాన్ని ప్రదర్శించారు. జిల్లా ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ రామకృష్ణ మాట్లాడుతూ ఆరుతడి విధానం ద్వారా నీరు వృథా కాకుండా పురుగులు, తెగుళ్లను సమూలంగా నివారించవచ్చన్నారు. అనంతరం రైతుల క్షేత్రాల్లో ఆరుతడి ప్రయోగం కోసం గొట్టాలను రైతులకు అందజేసి అమలు విధానంపై అవగాహన కల్పించారు.ట్రైనర్లు ముత్యాలు, జ్యోతి సూర్యనారాయణ,వెంకటరమణ పాల్గొన్నారు.

గోదావరికి వరద పోటు

కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో నీట మునిగిన ప్రధాన స్నానఘట్టాలు

కొవ్వూరు, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో గోదావరికి వరద పోటెత్తుతోంది. నదీ పరివాహక ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలకు ఉపనదులు, వాగులు, కాలువలు పొంగి గోదావరిలో కలుస్తున్నాయి. దీంతో గోదారమ్మ ఉధృతంగా ప్రవహిస్తోంది. కొవ్వూరు, రాజమహేంద్రవరం మధ్య ప్రశాంతంగా ప్రవహించే అఖండ గోదావరి వరద అధికంగా వచ్చి చేరుతుండడంతో సుడులు తిరుగుతూ ప్రమాదకరంగా ఉరకలు పెడుతుంది. గోష్పాదక్షేత్రంలోని ప్రధాన స్నానఘట్టాలను వరద ముంచెత్తింది. కనకదుర్గమ్మ ఆలయం ఎదురుగా ఉన్న స్నానఘట్టంలో కాశీ విశ్వేశ్వరస్వామి, గోవు, ఇతర దేవతామూర్తుల విగ్రహాలు నీట మునిగాయి.గోదావరి ప్రవాహం ఉధృతంగా ఉన్నందున్న నదిలో ఎవ్వరూ దిగరాదని సీఐ పి.విశ్వం తెలిపారు. గోష్పాదక్షేత్రంలో పుణ్యస్నానాలు ఆచరించే భక్తులు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.



ధవళేశ్వరం వద్ద గోదావరి ఉధృతి



కొవ్వూరు గోష్పాదక్షేత్రం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వరద గోదావరి



పెరవలి: మండలంలో సోమవారం ఉదయం నుంచి ఆకాశం మబ్బులు కమ్మి ఉన్నప్పటికీ సాయంత్రం వర్షం కురిసింది. తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తాయని వార్తలు వస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మూడు రోజులు క్రితం కురిసిన భారీ వర్షంతో పల్లపు ప్రాంతాల్లో ఇంకా నీరు నిలిచి ఉంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో పంటలకు నష్టం వాటిల్లుతుందని ఆందోళన చెందుతున్నారు.



పల్లంట్ల-కురుకూరు రోడ్డు దుస్థితి, లక్ష్మీపురంలో జలమయమైన రోడ్డు

ధవళేశ్వరం వద్ద పరవళ్లు

6,07,682 క్యూసెక్కులు సముద్రంలోకి

ధవళేశ్వరం, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహంతో ధవళేశ్వరం వద్ద గోదావరి పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోంది. సోమవారం ఉదయం 4.38లక్షల క్యూసెక్కులు సముద్రంలోకి విడుదల చేయగా సాయంత్రానికి కాటన్ బ్యారేజ్ మొత్తం గేట్లను పూర్తిగా ఎత్తివేసి ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాన్ని వచ్చింది వచ్చినట్టే దిగువకు వదిలివేస్తున్నారు. సోమవారం సాయంత్రానికి కాటన్‌బ్యారేజ్ ద్వారా 6,07,682 క్యూసెక్కులు సముద్రంలోకి ప్రవహిస్తోంది. దీంతో ధవళేశ్వరం వద్ద గోదావరి నీటి మట్టం 9.10 అడుగులుగా నమోదయింది. కాగా ఎగువన భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం పెరుగుదల నెమ్మదించి సాయంత్రానికి 37.70అడుగులకు చేరుకుంది. ఎగువన కాళేశ్వరం, పేరూరు, దుమ్ముగూడెం వద్ద నీటి మట్టం తగ్గుముఖం పట్టింది.

ఎగువ నుంచి భారీగా వరద ప్రవాహం వస్తున్న సమయంలోనే మొత్తం బ్యారేజ్ గేట్లను పూర్తిగా ఎత్తివేసి(ఆల్ క్లియర్ పొజిషన్) వచ్చిన ప్రవాహాన్ని వచ్చినట్టు దిగువకు వదిలేస్తుంటారు.ప్రస్తుతం అటువంటి పరిస్థితి లేకుండానే ఆల్ క్లియర్ పొజిషన్‌లో బ్యారేజ్ గేట్లు ఎత్తి వరద నీటిని సముద్రంలోకి వదిలి వేయాల్సిన పరిస్థితి ఏమిటో అధికారులకే తెలియాలి.

అధ్వానంగా రహదారులు

ఇబ్బందుల్లో ప్రయాణికులు

దేవరపల్లి, ఆగస్టు18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రోడ్లు అధ్వానంగా, గోతులమయం కావడంతో వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని యర్నగూడెం, త్యాజంపూడి, పల్లంట్ల, కురుకూరు, లక్ష్మీపురం, పల్లంట్ల రోడ్లు పెద్దపెద్ద గోతులమయంగా తయారయ్యాయి. వైసీపీ ఐదేళ్ల పాలనలో రోడ్లను పట్టించుకునే నాథుడేలేడు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు యర్నగూడెం, త్యాజంపూడి, పల్లంట్ల, కురుకూరు, లక్ష్మీపురం, పల్లంట్ల రోడ్డు, యాదవోలు, పొంగుటూరు రోడ్డు పెద్దపెద్ద గుంతలు పడి నీరు చేరింది. గుంతలు ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. తారు రోడ్లు కాస్తా మట్టి రోడ్లుగా తయారయ్యాయి. వాహనచోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

వరికి తెగుళ్లు సోకకుండా జాగ్రత్త పడాలి

తాళ్లపూడి మండలంలో ఏరువాక కేంద్ర శాస్త్రవేత్తల పర్యటన



తిరుగుడుమెట్టలో పంట పొలాలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

తాళ్లపూడి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో వరి పంటకు తెగుళ్లు సోకకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. జిల్లాలో వర్షాలు కురుస్తుండడంతో వివిధ దశల్లో ఉన్న వరి పంటలను పరిశీలించేందుకు సోమవారం జిల్లా ఏరువాక కేంద్ర శాస్త్రవేత్తలు మండలంలోని పలు గ్రా మాల్లో సోమవారం క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు చల్లా వెంకట నరశింహరావు, మానుకొండ శ్రీనివాస్, సీహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షపాతం సాధారణ స్థితిలోనే ఉందని ఎక్కడా పంటలు ముంపుకు గురి కాలేదన్నారు. ఈ వర్షాలు పంట ఎదుగుదలకు దోహదం చేయడమే కాక కొన్ని ఆకు మడత, ఆకు నల్లి పురుగులు వర్షాలకు కొట్టుకుని పోయాయన్నారు. ఒకవేళ తాత్కాలికంగా ముంపుకు గురైనప్పటికీ వెంటనే నీరు బయటకు పోయే పరిస్థితి ఉందన్నారు. ఒకవేళ పంట ముంపుకు గురైతే కొన్నా యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పల్లపు ప్రాంతంలో వరి పంట ఊడ్చిన దశ నుంచి పిలకల దశలో ముంపుకు గురైందన్నారు. ఎంటీయూ-1318, పీఎల్‌ఏ-1262, సంపద స్వర్ణ, ఎంటీయూ-1061, ఎంటీయూ-1064 ఐదు రోజుల వరకూ ముంపును తట్టుకుంటాయన్నారు.ఈ వాతావరణంలో ఆశించే తెగుళ్ల నివారణకు లీటరు నీటికి 1.0 గ్రా కార్బెండిజమ్ 2.0గ్రా. గాని కార్బెండిజమ్‌ను మాంకోజెబ్‌తో కలిపి గాని పిచికారీ చేసుకోవాలని సూచించారు. పిలకలు కట్టే దశలో నీటమునిగిన వరి పంట త్వరగా పుంజుకోవడానికి వీలైనంత త్వరగా నీటిని తీసివేసి ఎకరానికి 20 కిలోల యూరియాతో 10 కిలోల పొటాష్ అదనంగా వేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏవో రుచిత, వీఏఏలు షేక్ హనీఫా, సీహెచ్ మనీషా, రైతులు నామన దుర్గారావు, మద్దుకూరి రమణారావు, బోడపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తాళ్లపూడికి ఆర్టీసీ సర్వీసులు పునరుద్ధరించాలి

ఆర్డీవోకు టీడీపీ నాయకుల వినతి



ఆర్డీవో సుస్మితకు వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు

కొవ్వూరు, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): కొవ్వూరు, తాళ్లపూడి, అన్నదేవరపేట మీదుగా జంగారెడ్డిగూడెం బస్సు సర్వీసును పురుద్ధరించాలని టీడీపీ నాయకులు కొప్పాక జవహర్ డిమాండ్ చేశారు. సోమవారం కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మితను కలిసి వినతిపత్రం అందజేశారు. జవహర్ మాట్లాడుతూ కొవ్వూరు నియోజకవర్గంలో బస్ డిపో ఉన్నప్పటికీ అన్ని గ్రామాలకు ఆర్టీసీ సర్వీసులు నడపడం లేదని దీంతో ప్రజలు ప్రయాణాలకు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ప్రమాదాల బారిన పడుతున్నార న్నారు. గతంలో జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, రాజమహేంద్రవరం బస్సులు వయా తాళ్లపూడి మీదుగా రాకపోకలు సాగించేవని, వాటిని రద్దు చేయడంతో తాళ్లపూడి మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలుచేసినా తమకు ప్రయోజనం కలుగడం లేదన్నారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా కొవ్వూరు, తాళ్లపూడి, అన్నదేవరపేట, కొయ్యలగూడెం మీదుగా జంగారెడ్డిగూడెం, రాజమహేంద్రవరం బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు.

పీజీఆర్‌ఎస్‌కు 21 ఫిర్యాదులు

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

కొవ్వూరు, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డివిజినల్ ప్రజా సమస్యల పరిష్కార వేది(పీజీఆర్ఎస్)లో 21 ఫిర్యాదులు స్వీకరించినట్టు ఆర్డీవో రాణి సుస్మిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరై, ప్రజలనుంచి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలన్నారు. ప్రజలు తమ సమస్యలను తమ మండల కేంద్రాల్లో నిర్వహించే పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదుచేసి పరిష్కరించుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల డివిజనల్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రేపు ఎలక్ట్రికల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సదస్సు

కొవ్వూరు, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళంలో ఈ నెల 20న జరిగే ఎలక్ట్రికల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని యూనియన్ అధ్యక్షుడు రొంగల హరీష్‌కుమార్ అన్నారు. ఎలక్ట్రికల్ వర్కర్లు, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం, బీవోసీ బోర్డు పునరుద్ధరణ, సంక్షేమ పథకాలు అమలు వంటి వాటిపై పోరాట కార్యక్రమాలు రూపొందించనున్నట్టు చెప్పారు.కార్యక్రమంలో పి.వెంకన్న, చిన్నప్ప శ్రీనివాస్ పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

కొవ్వూరు, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): మండలంలోని పశివేదల గ్రామంలో ఉమా చంద్రశేఖరస్వామి ఆలయంలో సోమవారం అన్నపూర్ణ అన్నదాన ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. గ్రామానికి చెందిన పోగిరి రాములు జ్ఞాపకార్థం భార్య లక్ష్మీనారాయణమ్మ, కుమారులు శ్రీనివాస్, రమేష్ ఆర్థిక సహకారంతో 30 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రాయపాటి సుబ్బారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మలకపల్లిలో నేత్ర దానం



తాళ్లపూడి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మలకపల్లిలో మద్దుకూరి అక్కయ్య (70) సోమవారం మృతి చెందారు. దీంతో కుటుంబ సభ్యుల అంగీకారంతో నిడదవోలు రాజరాజేశ్వరి లయన్ కంటి వైద్య శాలకు సమాచారం అందించగా వైద్య సిబ్బంది వచ్చి అక్కయ్య కార్నియాలను సేక రించి హైదరాబాదులోని ఎల్‌వీ ప్రసాద్ కం టి ఆసుపత్రికి తరలించారని తెలిపారు. కార్యక్రమంలో కటుంబ సభ్యులు సుబ్బా రావు, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

» కోనసీమ యువతితో ఇన్‌స్టాలో పరిచయం
» మూడు నెలల క్రితం పెళ్లి



లింగాల శేషు, సుశీల దంపతులు(ఫైల్)

దేవరపల్లి/ఆలమూరు, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఆలమూరు మండలం మోదుకూరులో ఒక యువకుడు ఉరిపోసుకుని ఆత్మహత్యకు పాల్పడారు. ఆలమూరు ఎస్‌ఐ జి.నరేష్ వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం చిన్నాయిగుడెం గ్రామానికి చెందిన లింగాల శేషు(25) ఆదివారం సాయంత్రం మోదుకూరులో తాను నివాసముంటున్న ఇంట్లో ఫ్యాన్‌కు ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు చెప్పారు. శేషు, ఆలమూరు మండలం మోదుకూరు గ్రామానికి చెందిన గుంటూరి సుశీల ప్రేమించుకున్నారు. అయితే వారి వివాహానికి శేషు తల్లిదండ్రులు అభ్యం తరం వ్యక్తం చేయ్యడంతో ఈ ఏడాది మే 29న వివాహం చేసుకుని మోదుకూరులోని సుశీల ఇంటికి వచ్చారు. అదే ఊరులో మరో ఇంట్లో కాపురం ఉంటున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఇద్దరూ చర్చికి వెళ్లి వచ్చారు. సాయంత్రం ఇంట్లోని ఫ్యాన్‌కి శేషు ఉరిపోసుకుని మృతి చెందినట్టు సుశీల ఫిర్యాదు చేసినట్టు ఎస్‌ఐ పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి సోమవారం మృతదేహానికి శవపరీక్ష నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు. కాగా సుశీల, శేషులకు ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ప్రేమగా మారి ఇద్దరూ ఇంటి నుంచి వెళ్లిపోయి పెళ్లి చేసుకున్నారు. ఇదిలా ఉండగా ఈ ఘటనపై శేషు తల్లిదండ్రులు లింగాల రాము, సుబ్బలక్ష్మి మాట్లాడుతూ తమ కుమారుడు ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని దీనిపై పూర్తి విచారణ చేసి న్యాయం చేయాలని అంటున్నారు. దీనిపై ఆలమూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం చిన్నాయిగూడెం తీసుకొచ్చారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

అవాంఛనీయ సంఘటనలకు తావివ్వొద్దు

కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్

కొవ్వూరు, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా వినాయక చవితి పండుగను నిర్వహించుకోవాలని కొవ్వూరు డీఎస్పీ జి.దేవకుమార్ అన్నారు. సోమవారం కొవ్వూరు 1వ వార్డు రాజీవ్‌కాలనీ ప్రజలకు గత సంవత్సరం వినాయక చవితి సందర్భంగా కాలనీలో జరిగిన అల్లర్లు పునరావృతం కాకుండా కౌన్సెలింగ్ నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా పాటించవలసిన నిబంధనలను తెలియజేశారు. డీఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతలకు భంగం కలుగకుండా కల, మత, రాజకీయ ఘర్షణలకు తావులేకుండా చవితి పండుగను చేసుకోవాలన్నారు. పోలీసుల అనుమతితో మండపాలు ఏర్పాటు చేసుకోవాలని, కమిటీలు ముందస్తుగా డిక్లరేషన్, నిమజ్జన సమయంలో రూట్ మ్యాప్‌ను సమర్పించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐ పి.విశ్వం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌కు ఘన నివాళి

కొవ్వూరు, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): గొరిల్లా సైన్యాన్ని తయారుచేసి మొగలులపై దండెత్తి గోల్కొండపై బహుజన జెండాను ఎగురవేసిన తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ అన్నారు.నియోజకవర్గ గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం గామన్ బ్రిడ్జి వద్ద పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్యనారాయణ మాట్లాడుతూ కుల, మత, వర్గ విభేదాలు లేని సమ సమాజ స్థాపనకు కృషి చేసిన పాపన్న గౌడ్ జీవితం గౌడ యువతకు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో భీమన ఝాన్సీరాణి, కె.భీమారావు, అత్తిలి రాజు, జె.బాలకృష్ణ, ఎం.మురళీమోహన్, బి.నాగు, ఎం.సూర్యప్రకాష్, సాయిసురేష్, శ్రీను, మణికంఠ పాల్గొన్నారు.

ఎరువుల కొరత లేదు

పెరవలి, ఆగస్టు18(ఆంధ్రజ్యోతి): మండలంలో అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తహశీల్దార్ నిరంజీన్ తెలిపారు. మండలంలో ఎరువుల షాపులను, సొసైటీలలో ఎరువుల గొడౌన్‌లను సోమవారం తనిఖీ చేశారు. యూరియా, ఇతర కాంప్లెక్స్ ఎరువుల నిల్వలను పరిశీలించారు. ప్రభుత్వ ధరలకు ఎరువులు విక్రయించాలని అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

వినాయక చవితి ఉత్సవాలకు పందిరి రాట

నిడదవోలు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): నిడదవోలులోని యాదవుల వీధిలో వినాయక చవితి 11వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే చవితి ఉత్సవాలకు సోమవారం పూజలు నిర్వహించి రాట ముహూర్తం చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, మునిసిపల్ కమిషనర్ టి.కృష్ణవేణి, కౌన్సిలర్లు గంగుల వెంకటలక్ష్మి, పువ్వల రతీదేవి, చిలకల శారదాదేవి, కారింకి నాగేశ్వరరావు, పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు గంగుల గోపీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.